

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


సర్కారు బడిలో ఏఐ పాఠాలు



3లో.....


సంపుటి : 14 సంచిక : 09 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 08-01-2026 పేజీలు :12 వెల :03/-


## హైదరాబాద్ గచ్చిబౌలిలో డ్రగ్స్ పార్టీ క్రాక్‌డౌన్ 12 మంది అరెస్ట్

జనవరి 07 . (పల్లె వెలుగు )




గచ్చిబౌలిలోని కోవ్ స్టేస్ హోటల్లో జరుగుతున్న డ్రగ్స్ పార్టీపై పోలీసుల దాడులు చేశారు. 12 మందిని పట్టుకున్నారు. అయిదుగురు డ్రగ్ తీసుకున్నట్లుగా నిర్ధారణ అయింది. ఈ పార్టీలో పోలీస్ శాఖకు చెందిన అధికార్ని కూడా పోలీసులు గుర్తించారు.ఐతీబస్త్రం ఘితీఎ: హైదరాబాద్ గచ్చిబౌలిలో డ్రగ్స్ పార్టీ క్రాక్‌డౌన్.. 12 మంది అరెస్ట్+ఘఎష్ట్రఆఎశీఞ్రీఆ ఐతీబస్త్ర్రఘితీఎహైదరాబాద్, జనవరి 7: హైదరాబాద్ గచ్చిబౌలి ప్రాంతంలోని కోవ్ స్టే హోటల్‌లో డ్రగ్స్ పార్టీ నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు దాడులు చేశారు. సైబరాబాద్ పోలీసులు, ఈగల్ ఫోర్స్ బృందం సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పార్టీలో పాల్గొన్న 12 మందిని అరెస్ట్ చేశారు.హోటల్ మేనేజ్‌మెంట్‌లో కీలక స్థానాల్లో పనిచేస్తున్న యువకులు రీయూనియన్ పేరుతో ఈ ప్రైవేట్ డ్రగ్స్ పార్టీ నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. పోలీసులు నిర్వహించిన డ్రగ్ టెస్టుల్లో మేగేందర్, తేజేశ్వర్, రవి, సాయి ప్రసాద్, రమేశ్ అనే ఐదుగురు డ్రగ్స్ తీసుకున్నట్టు నిర్ధారణ అయింది. అరెస్టయిన వారిలో పోలీస్ శాఖకు చెందిన ఒక ఏఆర్ కానిస్టేబుల్ కూడా ఉన్నట్లు సమాచారం.ూదీచీ ఛానల్ ఫాలో అవ్వండిదీనిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 41/2026 కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణ కొనసాగిస్తున్నారు. హైదరాబాద్‌లో డ్రగ్స్ వాడకం, పార్టీలపై పోలీసులు కొనసాగిస్తున్న క్రాక్‌డౌన్‌లో ఇది మరో కీలక ఘటనగా మారింది.

## మున్సిపల్ ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి

జనవరి 07 .(పల్లె వెలుగు )



మునిసిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూసుకోవాలని, ఎన్నికల కమిషన్ ఎప్పుడు షెడ్యూల్ జారీచేసినా సిద్ధంగా ఉండాలన్నారు.ఎబఅఆఎఆజూఘశ్రీ వశ్రీవఏఆశీఅం మున్సిపల్ ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలిరాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదినినల్లగొండ టౌన్,మునిసిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు.

## మేడారం మహా జాతర ఏర్పాట్ల పరిశీలన

జనవరి 07 .(పల్లె వెలుగు )



భక్తులకు ఇబ్బందులు లేకుండా సమయానికి పనులు పూర్తి చేయాలి సీఎం పర్యటన సందర్భంగా సభ ఏర్పాట్లపై ప్రత్యేక భద్రత, మౌలిక సదుపాయాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు– మంత్రి సీతక్కమేడారం, :ప్రపంచ ప్రఖ్యాత మేడారం సమ్మక్కసారలమ్మ మహా జాతర ఏర్పాట్లను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పరిశీలించారు. జాతరకు తరలివచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జాతర ప్రాంగణంలో తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సదుపాయాలు, రవాణా మార్గాలు, క్యూ లైన్లు వంటి మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని సూచించారు. భక్తుల రాకపోకలు సజావుగా సాగేందుకు ట్రాఫిక్ నిర్వహణపై ముందస్తు ప్రణాళికలు అమలు చేయాలని తెలిపారు.

## అమరావతికి చట్టబద్ధత కల్పించండి

జనవరి 07 .(పల్లె వెలుగు )



–స్కీం నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఆర్థిక సాయం అందించండికేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి.

## ఆగని అమెరికా బరితెగింపు

జనవరి 07 వాషింగ్టన్ :(పల్లె వెలుగు )



వెనిజులా ఆయిల్ అప్పగిస్తోందంటూ ప్రకటన రష్యా జెండాలున్న ఆయిల్ ట్యాంకర్ సీజ్ గ్రీన్‌లాండ్ స్వాధీనానికి సన్నాహాలు పెరుగుతున్న ఉద్రిక్తతలు వాషింగ్టన్ : ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర స్థాయిలో నిరసనలు వ్యక్తమవుతున్నప్పటికీ అమెరికా బరితెగింపు ఏమాత్రం తగ్గడం లేదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వైఖరిలో ఏమాత్రం మార్పు లేకపోవడంతో ఉద్రిక్తతలు మరింతగా పెరుగుతున్నాయి. దానిని మార్కెట్ ధరకు విక్రయిస్తామని ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. అయితే, వెనిజులా ప్రభుత్వం నుండి ఎటువంటి ప్రకటన రాకపోవడం గమనార్హం. ట్రంప్ పోస్ట్‌కు పెద్ద ఎత్తున మీడియా కూడా ఈ విషయాన్ని విస్మరించింది. అయితే, ఆల్‌జజీరా ఛానల్ మాత్రం 'ట్రంప్ ప్రకటనపై వెనిజులా అధికారికంగా ఎటువంటి స్పందన వ్యక్తం చేయలేదు' అని పేర్కొంది.

## జమ్ముూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్ భద్రతా బలగాల ఉచ్చులో ముగ్గురు టెర్రరిస్టులు

జనవరి 07 .(పల్లె వెలుగు )




జమ్మూకశ్మీర్‌లో ఎస్ఓజీతో పాటు సీఆర్‌పీఎఫ్ బలగాలు సంయుక్తంగా ఎన్‌కౌంటర్ ఆపరేషన్ చేపట్టినట్టు జమ్మూ ఐజీపీ భీమ్ సేన్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్...భద్రతా బలగాల ఉచ్చులో ముగ్గురు టెర్రరిస్టులు శ్రీనగర్: జమ్మూకశ్మీర్ లోని కథువా జిల్లాలో ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు చుట్టుముట్టినట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో ఇద్దరు ముగ్గురు ఉగ్రవాదులు సంచరిస్తున్నట్టు సమాచారం అందడంతో గాలింపు చర్యలు జరుపుతున్నట్టు అధికారులు తెలిపారు.ూదీచీ ఛానల్ ఫాలో అవ్వండిబుధవారం మధ్యాహ్నం 4 గంటల ప్రాంతంలో బిలావర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కమద్ నల్లా సమీపంలో ఒక టెర్రరిస్టును స్థానికులు గుర్తించారు. ధన్ను పరోల్ వద్ద కూడా ఉదయం అతన్ని చూసినట్టు అధికారులకు సమాచారం అందింది. దీంతో అదనపు బలగాలు ఆ ప్రాంతానికి చేరుకున్నాయి. ఎస్ఓజీతో పాటు సీఆర్‌పీఎఫ్ బలగాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టినట్టు జమ్మూ ఐజీపీ భీమ్ సేన్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు.ఈ ఏడాది భద్రతా బలగాలు చేపట్టిన తొలి కీలక ఆపరేషన్ ఇదేనని, జమ్మూ ఐజీ, కథువా ఎస్ఎస్‌పీ శర్మ సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్నారని భద్రతా బలగాలు తెలిపాయి. ప్రస్తుతం ఎదురెదురు కాల్పులు కొనసాగుతున్నాయి.

## కార్యాలయాల ఏర్పాటుపై కసరత్తు

జనవరి 07 .(పల్లె వెలుగు )



ప్రజల ఆకాంక్ష మేరకు కూటమి ప్రభుత్వం అద్దంకి, దర్శి నియోజకవర్గాలను కలిపి అద్దంకి కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేసింది. ఇప్పటికే రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని తాత్కాలికంగా ఆర్‌అండ్‌బీ బంగ్లాలో ఏర్పాటు చేశారు. అయితే మిగిలిన శాఖలకు సంబంధించి కూడా డివిజన్ స్థాయిలో పలు కార్యాలయాల ఏర్పాటు జరగాల్సి ఉండటంతో కసరత్తు జరుగుతోంది. ప్రధానంగా అభివృద్ధి పనుల పర్యవేక్షణకు డివిజన్ స్థాయిలో డీఎల్‌డీవో కార్యాలయం ఏర్పాటుకు ఇప్పటికే కసరత్తు చేస్తున్నారు. కార్యాలయాల ఏర్పాటుపై కసరత్తుఅద్దంకిలో ఏర్పాటు చేసిన ఆర్‌డీవో కార్యాలయం అద్దంకి, ప్రజల ఆకాంక్ష మేరకు కూటమి ప్రభుత్వం అద్దంకి, దర్శి నియోజకవర్గాలను కలిపి అద్దంకి కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేసింది. ఇప్పటికే రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని తాత్కాలికంగా ఆర్‌అండ్‌బీ బంగ్లాలో ఏర్పాటు చేశారు. అయితే మిగిలిన శాఖలకు సంబంధించి కూడా డివిజన్ స్థాయిలో పలు కార్యాలయాల ఏర్పాటు జరగాల్సి ఉండటంతో కసరత్తు జరుగుతోంది. ప్రధానంగా అభివృద్ధి పనుల పర్యవేక్షణకు డివిజన్ స్థాయిలో డీఎల్‌డీవో కార్యాలయం ఏర్పాటుకు ఇప్పటికే కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం ఒంగోలు డీఎల్‌డీవో సువార్తమ్మను అద్దంకి ఇన్‌చార్జి డీఎల్‌డీవోగా నియమించారు. ప్రస్తుతం ఎంపీడీవో కార్యాలయంలో సమీక్షలు నిర్వహిస్తుండగా, ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించి కార్యాలయం ఏర్పాటు చేయాల్సి ఉంది. ఉపాధి పనులు పర్యవేక్షణకు, పింఛన్‌ల పర్యవేక్షణకు ప్రత్యేకంగా ఏపీడీలను నియమించటంతో పాటు కార్యాలయాలు ఏర్పాటు చేయాల్సి ఉంది.

## డిజిటల్ మాయాజాలంలో ఆబాలగోపాలం

జనవరి 07 .(పల్లె వెలుగు )



ఎకొన్నాళ్ల క్రితం నేను 'స్కూల్ హోం సపోర్ట్' అనే స్వచ్ఛంద సంస్థలో పని చేశాను. అప్పుడు ఫోన్లకు అతుక్కుపోతున్న పిల్లలపై ఆసక్తి కలిగింది. వారిని ఓపిగ్గా పరిశీలించాను. దీనికోసం చాలా పాఠశాలలు సందర్శించాను. నాకు కొట్టొచ్చినట్టు కనిపించిందేమంటే పిల్లలు తరగతి గదిలో పరధ్యానంగా వుండిపోతున్నారు. ఆటస్థలంలోనూ నిశ్శబ్దంగా వుంటున్నారు. వీరికేమైంది?పాఠాలు ఇప్పుడు చాలా చోట్ల స్క్రీన్ల మీద చెబుతున్నారు. పిల్లలు వీటిని చూస్తూ టీచర్ల వైపు చూడ్డమే మానేశారు. దీంతో పిల్లలు టీచర్లు ఒకరికి ఒకరు దూరమైపోతున్నారు. తీరిక సమయాల్లో పిల్లలు వాళ్లలో వాళ్లు కూడా మాట్లాడుకోవడం మానేస్తున్నారు. ఇప్పటి పిల్లలది ఏదో ఒక కొత్త లోకమనిపిస్తోంది. వారో కొత్త జాతిగా కనిపిస్తున్నారు. మన కుర్రకారు యవ్వనమంతా అశాంతి, చిరాకు, ఆందోళన, ఒంటరితనాలతో నిండిపోతోంది. తలచుకొంటే చాలా బాధేస్తోంది. ఆన్‌లైన్లో వచ్చే చెత్తను చూస్తే వారికే అసహ్యం వేసేది. ఏ పుస్తకాలూ చదవకుండా, చుట్టూ ఏం జరుగుతుందో తెలియకుండా ఇలా పట్టాలు తప్పిన బండిలా వుండిపోయే వాళ్లే కాదు.

## సైన్స్ రంగంలో అమెరికాను దాటుతున్న చైనా

సాంకేతిక రంగాలకు సమకూర్చే నిధులకు ట్రంప్ ప్రభుత్వం పదేపదే కోత పెట్టి, ఆ రంగాల అభివృద్ధిని దెబ్బ తీస్తున్నది. గతంలో ఎన్నడూ ఇలా లేదు. 2025 జనవరి–మార్చి నెలల మధ్య కాలంలో మూడు ప్రభుత్వ సంస్థలకు వెయ్యికి పైగా గ్రాంట్లను ట్రంప్ ప్రభుత్వం రద్దు చేసింది. నేషనల్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌కు ఇచ్చే నిధుల్లో 31 శాతం, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌కి ఇచ్చే నిధులలో 21 శాతం, నేషనల్ సైన్స్ ఫౌండషన్ నిధుల్లో 9 శాతం కోత పెట్టింది. కోత విధించటంలో నాసాకు సైతం మినహాయింపు లేదు. జులై 4న అమెరికా అధ్యక్షుడి సంతకంతో చట్టంగా మారిన ఒన్ బ్యూటిఫుల్ బిల్ యాక్ట్, 900 కోట్ల డాలర్లుగా వున్న నేషనల్ సైన్స్ ఫౌండేషన్ ప్రస్తుత బడ్జెటును 56 శాతం తగ్గించాలని చెప్పింది. సిబ్బందిలో, ఫెలోషిప్‌లలో 73 శాతం కోత పెట్టాలంది. పర్యావరణ పరిరక్షణ సంస్థ అయిన ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ ఏజెన్సీ నిధులపై దారుణమైన కత్తిరింపులు చేసింది.

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

గురువారం 08-01-2026


## రైతులు విశిష్ట సంఖ్య కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి.



మహానంది, పల్లె వెలుగు

రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రాల్లో, రైతు రిజిస్ట్రేషన్ చేయించుకుని 11 నెంబర్లతో కూడిన విశిష్ట సంఖ్యను పొందాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో రైతు విశిష్ట సంఖ్య కలిగి ఉన్న రైతులకు మాత్రమే, వ్యవసాయ శాఖ ద్వారా సంక్షేమ పథకాలు అందుతాయని, రైతులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రబీలో వేసిన పంటలకు వెంటనే పంట నమోదు చేసుకోవాలన్నారు. రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలన్నారు. రైతులు సేంద్రియ,ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గ చూపాలని, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా, ఎరువులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటేశ్వర్లు, గ్రామ ఉద్యాన అధికారి విశ్వద, రైతులు పాల్గొన్నారు.

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో నంద్యాలలో ఈ నెల 9 న మెగా జాబ్ మేళా.

-నిరుద్యోగ యువతీ యువకులు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



నంద్యాల జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే లక్ష్యంగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి భారీ :మెగా జాబ్ మేళా ఏర్పాటు చేశామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. బుధవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ వికాస శిక్షణ ప్లేస్మెంట్ సంస్థల సహకారంతో ఈ నెల 9వ తేదీన శుక్రవా రం నంద్యాల పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో ఉన్న శ్రీ రామకృష్ణ పీజీ కళాశాల ఆవరణలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఈ జాబ్ మేళాలో దేశవ్యాప్తంగా ప్రభుత్వ గుర్తింపు పొందిన టెక్ మహీంద్రా, టాటా ఎలక్ట్రానిక్స్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ప్రీమియర్ ఎనర్జీస్ వంటి దిగ్గజ సంస్థలు పాల్గొంటున్నాయనీ, మొత్తం 800 ఖాళీలను ఈ జాబ్ మేళా వేదిక ద్వారా భర్తీ చేయనున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

## భవన నిర్మాణాల వ్యర్థాల నిర్వహణ పటిష్టం

-నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



నగరంలో సి & డి (కన్స్ట్రక్షన్ అండ్ డిమాలిషన్) వ్యర్థాల నిర్వహణను మరింత పటిష్టంగా అమలు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. బుధవారం కమిషనర్ తన క్యాంపు కార్యాలయంలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో సి & డి వేస్ట్ మేనేజ్మెంట్ విధానంపై సమావేశం నిర్వహించారు. నగర సుందరీకరణ, పర్యావరణ పరిరక్షణకు సి & డి వ్యర్థాల నిర్వహణ కీలకమని పేర్కొన్నారు. నిర్మాణ, కూల్చివేత పనుల నుంచి వచ్చే సి & డి వ్యర్థాలను ప్రజలు ఎక్కడబడితే అక్కడ పడేయకుండా యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. సి & డి వ్యర్థాల సేకరణ, తరలింపుకు ట్రాక్టర్‌కి రూ.500 చొప్పున ప్రకారం నామమాత్రపు రవాణా చార్జీలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు, అధికారికంగా నియమిత వ్యవస్థ ద్వారానే తరలించాలని తెలిపారు. ప్రైవేట్ వ్యక్తులు సి & డి వ్యర్థాలను తరలించడం అనుమతించబోమని, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పరమేష్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, ఆర్. ఎస్. ఎస్. వాదులే నిజమైన దేశ ద్రోహులు

-జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్ముని పేరును తొలగించడం దుర్మార్గమైన చర్య-జెంగిటి లక్ష్మినరసింహ యాదవ్



కర్నూలు ప్రతినిధి. జనవరి 07 . (పల్లె వెలుగు ):

జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్ముని పేరును తొలగించడం దుర్మార్గమైన చర్య స్వాతంత్ర పోరాటం విలువ తెలియకే ఇలా చేస్తున్న మోడీ ప్రభుత్వం తక్షణమే ఆయన పేరును పునరుద్దరించాలని లక్ష్మినరసింహ యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీజేపీ, అర్ఎస్ఎస్ నాయకులే తమ దృష్టిలో నిజమైన దేశ ద్రోహులని ఏఐసీసీ సభ్యులు, కర్నూల్ జిల్లా ఇంచార్జ్, పాణ్యం నియోజకవర్గ కో ఆర్డినేటర్ లక్ష్మినరసింహ యాదవ్ అన్నారు.పాణ్యం నియోజకవర్గం కర్నూల్ అర్బన్ పార్టీ కార్యాలయం లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశం లో పాల్గొని లక్ష్మినరసింహ యాదవ్ మాట్లాడుతూ కేంద్రం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి ఈ దేశం లో ఒక కుట్ర జరుగుతుందని స్పష్టంగా తెలుసుంది.రామ్ జి అని నాతురామ్ గాడ్సే పేరు వచ్చే విధంగా జాతీయ ఉపాధి హామీ పథకానికి పేరు పెట్టడం సిగ్గు చేటన్నారు.స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసినటువంటి మహాత్మా గాంధీ కేవలం ఈ దేశం లో కాదు ఈ ప్రపంచంలోని అందరు కూడ స్మరించుకోవడం జరుగుతుంది.అలాంటి మహాత్మా గాంధీ పేరు మార్చి జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలానే కుట్రతో ఈ పేరు మార్పిడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు,నిరుపేదలకు,గ్రామీణ ప్రాంతాల ప్రజలకు జీవనధారమైన పథకమే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో లో 90% నిధులిస్తే రాష్టం మాత్రం 10% నిధులు ఖర్చు పెట్టి దాదాపు 100 రోజులు పని ఆహార పథకాన్ని గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ అందించింది.ఇది ఒక బృహత్కరమైన పథకం అని ఆనాడు వైస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు అలాగే రఘువీరారెడ్డి వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు మన రాష్ట్రములోనే ఆంధ్రప్రదేశ్ లోని బండపల్లి లో మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ గారు ఆ పథకాన్ని ప్రారంభించడం జరిగింది.మరి ముఖ్యంగా ఈ దేశం లో సౌత్ లో సంభందించిన రాష్టాలే ఈ పథకాన్ని ఎక్కువగా ఉపయోగించుకుంటున్నారనే కుట్రతోనే బీజేపీ ప్రభుత్వం, ప్రధానమంత్రి, అమిత్ షా,ఈ పథకాన్ని ఎత్తివేయడం కోసం ఈ పథకాన్ని నీరుకార్చే విధంగా పన్నాగాలు పన్నుతున్నారని తెలియజేస్తున్నాను.ఎందుకంటె అత్యధిక నిధులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ ఇలాంటి రాష్టాలలోనే ఈ పనికి ఆహార పథకం ఉపయోగించుకుంటున్నారనే లెక్కలు చూసిన తరువాతనే ఇక్కడ సౌత్ రాష్టాలలోనే ఒక కుట్రతోనే ఈ పథకాన్ని ఎట్టివేయడం కోసం బీజేపీ ప్రభుత్వం పని చేస్తుంది.అందుకోసమే ఈ దేశంలోని కార్మికులు, కర్శకులు,గ్రామీణ ప్రాంతాలలోని పెదలందరు కూడ మేలుకోండి.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించకపోతే ఇప్పటికే కర్నూల్ ప్రాంతంలోని పచ్చిమ ప్రాంతంలో వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని గుంటూరు కానీ,విజయవాడ కానీ అదేవిదంగా కోనసీమ జిల్లాలకు పని చేసుకోవడం కోసం పొట్ట చేత పట్టుకొని పిల్లా పాపలతో చేత పట్టుకొని వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడింది.అదే ఈ పథకం వచ్చిన తరువాత 100 ఆ గ్రామం లోనే పని ఆహార పథకం కింద వారికి ఉపాధి కల్పించాలని తీసుకోచ్చిన ఈ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ నిధుల కొరత విధిస్తూ ఈరోజు పేద బడుగు బలహీన వర్గాల కార్మికులకు, చేనేతలకు, వృత్తిదారులకు పని లేనప్పుడు పనికి ఆహార పథకాన్ని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవారు.కానీ ఈరోజు 60% నిధులస్తూ 70 రోజులు మాత్రమే పనికి ఆహార పథకాన్ని కల్పించడం దుర్మార్గమైన చర్య.అదేవిధంగా ఇప్పటికి పని ఆహార పథకంలో పని చేస్తున్నటువంటి కూలీలకు 3, 4 నెలల నుంచి కూడ వారి కూలీలు రాని పరిస్థితి.బీజేపీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్నా టీడీపీ,జనసేన అదే విధంగా ప్రతిపక్షం లో ఉన్నటువంటి వైస్ జగన్ మోహన్ రెడ్డి మహాత్మా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఒక కుట్రతో ఎత్తివేస్తుంటే ఎందుకు మీరు మాట్లాడలేదని మిమ్మల్ని ప్రశ్నిస్తున్నాను.అందుకోసమే ఈ రాష్ట్రము లోని ఎమ్మెల్యే అందరు కూడ రేపు అసెంబ్లీ సమావేశాల్లో కూడ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి, నరేంద్ర మోడీకి పంపించాలని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాను.లేని పక్షం లో ప్రతి గ్రామం తీసుకోచ్చి ఈ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఒక గ్యారంటీ పథకం గా కాంగ్రెస్ పార్టీ తీసుకొని వస్తే గ్యారంటీ లేని పథకంగా తీసుకోచ్చిన బీజేపీ ప్రభుత్వం పైన ప్రజల్లో చైతన్యం తీసుకోచ్చి బుద్ది చెప్పే ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.ఖచ్చితంగా నరేంద్ర మోడీకి పోయే కాలం వచ్చింది కాబట్టే మహాత్మా గాంధీ పేరును తొలగిస్తున్నాడు.మీరు నిజంగా కొత్త సంక్షేమ పథకాలు తీసుకోచ్చి నిరుద్యోగులకు, యువతకు ఉపయోగ పడేవి తీసుకొని వచ్చి మీరు పెట్టుకోవలసిన పథకాల పేర్లు పెట్టుకోండి కానీ ఉన్న పథకాలకు పేర్లు మార్చి రాముడి పేరుతోనో లేక గాడ్సే పేరుతోనో లేక హిందువుల పేర్లతోనో ప్రజలను మోసం చేయాలనుకోవడం లేదా ఒక మతం తో రాజకీయాలు చేయడం సిగ్గుచేటని బీజేపీ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమం లో కేకేసి నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు & కడప, అనంతపురం జిల్లాల ఇంచార్జ్ పఠాన్ అభిబ్ ఖాన్, మరియు నంద్యాల పార్లమెంట్ ఆర్గనైజేషర్, ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ స్టేట్ మైనారిటీ సెక్రటరీ ఎస్ రజాక్ వలి, కిసాన్ సెల్ నంద్యాల జిల్లా అధ్యక్షులు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా? జాగ్రత్త!

-విలువైన వస్తువులు లాకర్లలో భద్ర పరుచుకోండి దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలికర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

వెల్లడిపల్లె వెలుగు కర్నూలు బ్యూరో



సంక్రాంతి పండుగ వేళ సొంతూళ్లకు వెళ్లే ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సూచించారు. బుధవారం ఆయన జిల్లా ప్రజలను ఉద్దేశించి పలు కీలక సూచనలు చేస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. పండుగ సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారు అజాగ్రత్తగా ఉండొద్దని, తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా చోరీలను అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు.సోషల్ మీడియాలో పోస్టులు వద్దుచాలామంది కుటుంబ సమేతంగా ఊర్లకు వెళ్లేటప్పుడు ఆ సమాచారాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటారని, ఇది దొంగలకు అవకాశంగా మారుతుందని ఎస్పీ హెచ్చరించారు. అపరిచితులకు ఇంట్లో ఎవరూ లేరనే విషయం తెలియకుండా జాగ్రత్త పడాలన్నారు.ఎస్పీ సూచించిన ప్రధాన జాగ్రత్తలు:వెలుగు ఉండేలా చూసుకోండి: రాత్రి వేళల్లో ఇళ్ల వద్ద లైట్లు వెలిగేలా ఏర్పాటు చేసుకోవాలి. చీకటిగా ఉంటే ఇంట్లో ఎవరూ లేరని దొంగలు సులభంగా గుర్తిస్తారు.సిసి కెమెరాలు: అపార్ట్‌మెంట్లు, కాలనీ వాసులు సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల భద్రత మెరుగుపడుతుంది.లాకర్ల వినియోగం: ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు నగదు, బంగారం వంటి విలువైన వస్తువులను ఇంట్లో ఉంచరాదు. వాటిని బ్యాంకు లాకర్లలో లేదా సురక్షిత ప్రాంతాల్లో భద్రపరుచుకోవడం ఉత్తమం.ప్రయాణాల్లో అప్రమత్తత: బస్సుల్లో ప్రయాణించేటప్పుడు నగలు, బ్యాగుల పట్ల జాగ్రత్త వహించాలి. గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే ఆహార పదార్థాలను, పానీయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించవద్దు.పోలీసులకు సమాచారం అందించండిజిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని విక్రాంత్ పాటిల్ గారు తెలిపారు. ఎక్కడైనా అనుమానితులు కనిపిస్తే లేదా అసాంఘిక శక్తుల కదలికలు గమనిస్తే వెంటనే డయల్ 100 లేదా 112 కు ఫోన్ చేసి స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ చిన్నపాటి జాగ్రత్తలతో సంక్రాంతి పండుగను ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవాలని ఆయన జిల్లా వాసులకు పిలుపునిచ్చారు.

# ఓంకారం లో వేలం పాటలు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 7 :

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి ఆలయంలో బుధవారం దేవస్థానం ఆధ్వర్యంలో వేలం పాటలను నిర్వహించారు. నంద్యాల డివిజన్ తనిఖీ అధికారి హరిచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో టెంకాయలు , శీతల పానీయాలు పాదరక్షలు భద్రపరుచుకునే హక్కు గాను బహిరంగ వేలం పాటలను నిర్వహించారు. శీతల పానీయాలకు సంబంధించి గత సంవత్సరం 1,20,000 రూపాయలకు వేలంపాట జరుగగా, ఈ సంవత్సరం సోమయ్య యాజుల పల్లెకు చెందిన పుష్పరాజ్ అనే వ్యక్తి రక్షా నలభై ఐదు వేల రూపాయలకు వేలం పాటను దక్కించుకున్నారు. గత సంవత్సరం కంటే 25వేల రూపాయల ఆదాయం పెరిగింది. శీతల పానీయాలకు సంబంధించి గత సంవత్సరం 31 వేల రూపాయలకు పాడుకోగా ప్రస్తుతం సోమ యాజులపల్లెకు చెందిన పవన్ కుమార్ అనే వ్యక్తి 42 వేలకు పాడుకున్నారని తెలుస్తోంది. వీటిలో కూడా గత సంవత్సరం కంటే 11 వేల రూపాయల ఆదాయం వచ్చింది. టెంకాయలు అమ్ముకునేందుకు,మరియు పాదరక్షలు భద్రపరచుకునే హక్కు కై వేలంపాటలకు ఎవరు ముందుకు రానందున వాయిదా వేశారు. వేలం పాటల్లో దేవస్థానం చైర్మన్ అల్లె చెన్నారెడ్డి, దేవస్థానం ఆలయ నిర్వహణ అధికారి నాగప్రసాద్, ధర్మకర్త మండలి సభ్యులతో పాటు అర్చకులు చక్రపాణి శర్మ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1



# ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి






-నెలవారీ ప్రణాళికతో లక్ష్య సాధనకు కృషి చేయాలి.

-పురోగతి లేని మండలాలపై ప్రత్యేక దృష్టి.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
ఉగాది పండుగ నాటికి జిల్లాలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి హౌసింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో హౌసింగ్ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ డీఈలు, ఏఈలతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ శ్రీహరి గోపాల్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నాటికి రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయాలని లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా జిల్లాకు కేటాయించిన 14,868 ఇళ్ల నిర్మాణాలను నియోజకవర్గాల వారీగా స్పష్టమైన లక్ష్యాలతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం రూఫ్ స్థాయిలో ఉన్న 1,583 ఇళ్లు, లింటెల్ స్థాయిలో ఉన్న 2,805 ఇళ్లు, బేస్‌మెంట్ స్థాయిలో ఉన్న 6,880 ఇళ్ల నిర్మాణాలను తక్షణమే పూర్తి చేసేలా హౌసింగ్ ఇంజనీర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే పిఎం జన్మన్ పథకం కింద వివిధ దశల్లో ఉన్న 556 ఇళ్ల నిర్మాణాలు కూడా నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో నెలవారీ ప్రణాళికలు రూపొందించి, పూర్తి చేయాల్సిన ఇళ్ల వివరాలను ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఈలు, డీఈలకు స్పష్టంగా అందజేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులను ప్రత్యక్షంగా కలసి, ఇళ్ల నిర్మాణాల ప్రాధాన్యతను వివరించి అవగాహన కల్పిస్తూ పనులు పూర్తి చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా ఉయ్యాలవాడ, కోవెలకుంట్ల, గడివేముల మండలాల్లో ఇప్పటివరకు ఒక్క ఇల్లు కూడా పూర్తి కాలేదని పేర్కొంటూ జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. తక్కువ పురోగతి సాధించిన మండలాలను ప్రత్యేకంగా తనిఖీ చేయనున్నట్లు స్పష్టం చేశారు.కొత్తగా ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు హౌసింగ్ 2.0 ( పి ఎం ఏ వైయు 2.0) పథకం ద్వారా పట్టణ పేదలు మరియు మధ్యతరగతి కుటుంబాలకు రూ.2.50 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేస్తున్న విషయాన్ని లబ్ధిదారులకు విస్తృతంగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్లక్ష్యం చేయకుండా, సానుకూల దృక్పథంతో పనిచేస్తూ, ముఖ్యంగా రూఫ్ స్థాయిలో నిలిచిపోయిన నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హౌసింగ్ అధికారులకు ఆదేశించారు.

# బొగ్గు లైన్ లో నివసించే పేదలకు న్యాయం చెయ్యకుండా ఖాళీ చేయిస్తే ఊరుకోం, అడ్డుకుంటామని సిపిఎం హెచ్చరిక.






-కూటమి ప్రభుత్వ హామీ ప్రకారం రెండు సెంటర్లలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించిన తర్వాతే ఖాళీ చేయించాలి.

పల్లె వెలుగు నంద్యాల రూరల్.
నంద్యాల పట్టణంలోని బొగ్గులైన్ లో దాదాపు 100 సంవత్సరాల నుండి జీవనం సాగిస్తున్న పేద ప్రజలను అభివృద్ధి పేరుతో ఇల్లు ఖాళీ చేయించాలని చూస్తే ఊరుకోబోమని వారికి రెండు సెంట్ల ఇళ్ల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి ఖాళీ చేయించాలని లేకుంటే సిపిఎం పార్టీగా దశలవారీగా ఆందోళనలు ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. నాగరాజు, సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్,సీనియర్ నాయకులు తోట మద్దులు,పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు పుల్లా నరసింహ, కే మహమ్మద్ గౌస్,మౌలాలి లు అన్నారు.బొగ్గు లైన్లో నివసించే పేద ప్రజలతో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే. మహమ్మద్ గౌస్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో బొగ్గుల వాసులు మహారాజ్, అశోక్,సురేష్, వెంకటరమణరాజు, రామాంజనేయులు, పెద్దక్క, లక్ష్మి,విజయ్, సాయి, కృష్ణ, హరికృష్ణ లతోపాటు 200 మంది బొగ్గులైన్ వాసులు పాల్గొనడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ గత వైస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో బొగ్గులైన్ ఖాళీ చేయించేందుకు ప్రయత్నించగా అప్పటి ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత మంత్రి ఫరూక్ , మాజీ శాసనసభ్యులు భూమా బ్రహ్మానంద రెడ్డి , టిడిపి నాయకులు ఎన్.ఎం.డి. ఫిరోజ్, తులసి రెడ్డి, జనసేన నాయకులు పిడతల సుధాకర్, బీజేపీ నాయకులు ఇలాంటి వారంతా తొలగించడాన్ని వ్యతిరేకించి మా ప్రభుత్వం వస్తే కచ్చితంగా మీకు, మీ కుటుంబాలకు అండగా ఉంటామని మీకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చి వ్యతిరేక పోరాటం చేశారని, అయితే నేడు అధికారంలో ఉన్నప్పుడు గతంలో ఇచ్చిన మాటను విస్మరించి నేడు బలవంతంగా మాకు ఓట్లు వేయలేదు అనే సాకుతో బొగ్గులైన వాసులందరినీ ఖాళీ చేయించే లా అధికార గణంతో ముందుకు పోవడం సరైనది కాదని అన్నారు. అదేవిధంగా నంద్యాల పట్టణంలో యువగర్జన సభలో లోకేష్ ద్వారా హామీని ఇప్పించి నేడు అవన్నీ మాకు పట్టడం లేదని అధికారం కోసమే మేము అలా చేశామని అధికారం వచ్చిన తర్వాత ప్రజలు ఏమైపోతే మాకేమి అన్నట్లు వ్యవహరించడం సరైనది కాదని అక్కడున్న వాసులకు గతంలో ఇచ్చినాము అని చెప్పడం తప్ప నేటి వరకు కూడా శాశ్వత పరిష్కారం చూపడం లేదని కేవలం ఓట్లు వచ్చినపుడు మాత్రమే ఇంటింటికి వెళ్లి దండం పెట్టి మరి మాకు ఓటు వేయించండి, వేయండి మేము మీకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని చెప్పి నమ్మించడం అలవాటుగా మారిందని ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు కృషి చేయాలని ప్రతి ఒక్కరికి రెండు సెంట్ల ఇళ్ల స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించి, అక్కడ అన్ని రకాల మౌలిక వసతులను కల్పించి ఖాళీ చేయించాలని అట్లా ఏమి చేయకుండా ఖాళీ చేయిస్తామంటే సిపిఎం పార్టీగా చూస్తూ ఊరుకోబోమని అడ్డుకుంటామని ప్రజా ప్రతినిధులు ప్రజల పక్షాన ఉండకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తాము అధికారం ఉంది అంటే అధికారం శాశ్వతం కాదని ప్రజలే శాశ్వతమని గుర్తించుకోవాలని రాబోయే కాలంలో ప్రజల కోపానికి గుడి కాకుండా ఉండాలంటే అక్కడ నివసించే వారందరికీ శాశ్వత పరిష్కారం చూపించాలని అన్నారు.అనంతరం తాసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ బొగ్గు లైన్లో ఉన్నటువంటి పేద ప్రజలందరికీ న్యాయం చేయాలని సిపిఎం పార్టీ చేస్తున్న ధర్నా సమంజసమైనది అక్కడ ఉన్న వారందరి తగిన న్యాయం చేసే వరకు ఖాళీ చేయించబోమని నంద్యాల లో ఎక్కడెక్కడ స్థలాలు ఉన్నాయో చూస్తున్నామని వీలైనంత త్వరలో అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ని ఇవ్వడం జరిగింది.

# అమరావతికి చట్టబద్ధత కల్పించండి అమిత్ షాకు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి



పల్లె వెలుగు
కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీఅమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు పెట్టాలని విజ్ఞప్తిజీ-రామ్-జీ పథకం నిధుల వాటాపై వెసులుబాటు కల్పించాలని విన్నపం 60:40 నిష్పత్తితో రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని వివరణరాష్ట్రానికి కేంద్ర సహకారం కొనసాగించాలని కోరిన ముఖ్యమంత్రిన్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు.

# కార్పొరేషన్ ఆదాయానికి గండి పడితే సహించను

నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో
కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌కి రావాల్సిన ఆదాయానికి గండి పడేలా వ్యవహరిస్తే సహించబోమని, కఠిన చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ హెచ్చరించారు. బుధవారం ఆయన రెవెన్యూ విభాగ సిబ్బందితో మున్సిపల్ దుకాణాల అద్దెలు, పన్ను వసూళ్లపై సమీక్ష నిర్వహించారు. టైటిల్ ట్రాన్స్ఫర్, పన్ను విధింపు సమయంలో అవకతవకలను ఉపేక్షించబోమని, మున్సిపల్ షాపుల గుడ్‌విల్, అద్దె వసూళ్లలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్‌ఓలు జునైద్, స్వర్ణలత, వాజిద్, ఆర్‌ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# మూసుకు పోయిన రహదారికి మరమ్మతులు





బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 7 :
మూసుకుపోయిన రహదారిని మరమ్మతులు చేసేందుకు గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు. బండి ఆత్మకూరు లోని చౌడేశ్వరి దేవాలయం నుండి ఆదర్శ పాఠశాల వరకు ఉన్న రోడ్డు కిరుపక్కల కంపచెట్లు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రతిరోజు నంద్యాల ఆర్టీసీ డిపో నుండి ఆదర్శ పాఠశాలకు రెండు బస్సులను నడుపుతున్నారు. రహదారి వెంట కంప చెట్లు విపరీతంగా పెరిగిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతూ ఉండేది. సంవత్సరాల కాలం నుండి ఇదే పరిస్థితి నెలకొని ఉండటంతో ఈ విషయంపై ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఫిర్యాదు అందింది. ఈ విషయంపై స్పందించిన పంచాయతీ అధికారులు బుధవారం రోడ్డు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించే పనులకు పూనుకున్నారు. ప్రోక్లైనర్ ను తెప్పించి ఉదయం నుండే కంపచెట్లను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. కంపచెట్లను తొలగించి రోడ్డుకు ఇరువైపులా మట్టిని తవ్వి చదును చేసే పనులకు పూనుకున్నారు. దీనివల్ల రాకపోకలకు అంతరాయం లేకుండా ఉంటుందని కళాశాల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి అక్బర్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది మరమత్తు పనులను చేపట్టారు

# సర్కారు బడిలో ఏఐ పాఠాలు

మొదటి పేజీ తరువాయి..........

100 పాఠశాలల్లో పాల్‌ల్యాబ్స్ ద్వారా వినూత్న బోధన కృత్రిమ మేథ అనుసంధానంతో ట్యాబ్‌ల ద్వారా నేర్చుకుంటున్న విద్యార్థులుసర్కారు బడిలో ఏఐ పాఠాలు పాల్ ల్యాబ్‌లో పాఠాలు నేరుస్తున్న విద్యార్థులుతిరుపతి(విద్య), ఆంధ్రజ్యోతి: చేతుల్లో ట్యాబులు. టేబుల్‌పై నోట్సు. ఒకవైపు వింటూ.. మరోవైపు విన్నది, నేర్చుకున్నది రాసుకుంటున్నారు. అర్థం కాకుంటే మరోసారి వెనక్కి వెళ్లి చూస్తున్నారు. ఇలా వీడియో.. ప్రశ్న.. విశ్లేషణ.. పున‘బోధన– విధానంలో ఏఐ అనుసంధానంతో రూపొందిన పాఠాలను నేర్చుకుంటున్నారు ప్రభుత్వ బడిలోని విద్యార్థులు.విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన కూటమి ప్రభుత్వం.. పాల్ ల్యాబ్స్‌ను విస్తృతం చేస్తోంది. తరగతి గదిలో విద్యార్థులందరూ ఒకే సామర్థ్యాన్ని కలిగి ఉండరు. కొందరికి పాఠం ఒక్కసారి చెబితే అర్థమవుతుంది. మరికొందరికి మరిన్ని ఉదాహరణలు కావాలి. ఈ వ్యత్యాసాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షాభియాన్ ద్వారా పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్ (పాల్) విధానాన్ని ప్రవేశపెట్టింది. పాల్‌ల్యాబ్ అంటే.. ఓ ప్రయోగ శాల. ఇదొక డిజిటల్ అభ్యాస వేదిక. ఇక్కడ విద్యార్థుల చేతిలో ట్యాబ్‌లు మాత్రమే ఉంటాయి. ఇంటర్నెట్‌కు అనుసంధానించబడి, ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారితంగా ఈ ట్యాబ్‌లు పనిచేస్తాయి. ఈ విధానంలో విద్యార్థి తన సామర్థ్యం మేరకు, తన సొంత వేగంతో పాఠాలు నేర్చుకునేందుకు అవకాశం ఉంటుంది. ప్రతీ విద్యార్థి అవసరాలకు తగినట్టుగా, తాను అర్థం చేసుకోగలిన స్థాయిలో ఏఐ విద్యార్థులకు వినూత్నంగా బోధిస్తుంది.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
గురువారం 08-01-2026

## కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించండి, ఎంపీడీవో సావిత్రి



దొర్నిపాడు జనవరి 5 పల్లె వెలుగు న్యూస్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా ఉండేందుకు చేపట్టిన కుటుంబసర్వే అధికారులకు ప్రజలు ఇళ్ల వద్ద ఉండి సహకరించాలని ఎంపీడీవో సావిత్రి అన్నారు, మండలంలోని చాకరాజు వేముల బురారెడ్డి పల్లి గ్రామంలో సర్వే నిర్వహిస్తున్నామన్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కుటుంబం సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఉండేందుకు తాజాగా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ (ఎఫ్ బి,ఎం ఎస్ )సిస్టం తీసుకొచ్చిందన్నారు, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే 2026 కు ప్రభుత్వం శ్రీకారం చుట్టి మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీల్లో సర్వేకు ఆదేశించిందన్నారు శిక్షణ పొందిన సర్వే సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ మార్గదర్శకరాల ప్రకారము కుటుంబానికి సంబంధించిన వివరాలన్నీ ఆన్లైన్లో నమోదు చేస్తారన్నారు, మృతులు, శాశ్వత వలస వెళ్లిన వారి పేర్లను తొలగిస్తామన్నారు, సర్వేకు సంబంధించిన వ్యాప్ లో వ్యక్తిగత కుటుంబ స్థాయి వివరాల నమోదు చేస్తామన్నారు, వ్యక్తిగత ఆధార్ పేరు, జననతేదీ, చరవాణి నెంబరు ఉమ్మడి కుటుంబ స్థాయిలో వివాహాల స్థితి, భర్త పేరు ,ఆధార్ నంబర్లు, కుల మత విద్యార్హతల వివరాలు, అప్లోడ్ చేస్తామన్నారు పైవన్నీటిని క్రోడీకరించి ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు ప్రభుత్వం అందిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి, సచివాల సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ప్రజలు పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకం పై రైతులకు అవగాహన

ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 7 :—

పండ్ల తోటల పెంపకంలో రైతులకు అవగాహన కల్పించి వారిని ప్రోత్సహించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం బండి ఆత్మకూరు ఉపాధి కార్యాలయంలో జరిగిన ఒక సమావేశంలో ప్రాజెక్టు డైరెక్టర్ పాల్గొని ప్రసంగించారు. ఉద్యానవన శాఖకు ద్వారా పండ్ల తోటల పెంపకం విషయంలో పనస,అవకాడో, మునగ, వెదురు పెంపకం వాటికి సంబంధించి రైతులకు అవగాహన కల్పించాలని, వీటివల్ల ఏర్పడే ప్రయోజనాలను గురించి కూడా రైతులకు తెలియజేపాలని పేర్కొన్నారు. వికసిత గ్రామీణ ఉపాధి పథకం గురించి పిడి మాట్లాడుతూ గ్రామీణ మౌలిక వసతులు జీవనోపాధి కల్పన వాతావరణ నిరోధక మార్పుల పనులు, నీటి భద్రత పనులను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఉపాధి పనులకు సంబంధించి శ్రామికులకు పనులు కల్పించాలని అన్నారు. వంద రోజులు పూర్తి చేయు వారి సంఖ్యను కూడా పెంచాలని సిబ్బందిని ఆదేశించారు. కంపోస్ట్ పెట్టు ఎరువు గుంతలు మండలానికి ఇచ్చినటువంటి 2,347 గుంతలను పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ వసుధారెడ్డి తోపాటు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## వెనెజువెలా చమురు నౌకను స్వాధీనం చేసుకున్న అమెరికా బలగాలు

పల్లెవెలుగు

ట్యాంకర్‌ను కొన్ని రోజులుగా వెంబడించిన అమెరికాగత నెలలో వెనెజువెలా వైపు వెళ్తున్న ఈ నౌకను స్వాధీనం చేసుకునేందుకు యత్నంఅట్లాంటిక్‌లో తిరుగుతుండగా తాజాగా దాని పైకి చేరుకున్న అమెరికాఆంక్షల కారణంగా ఉత్తర అట్లాంటిక్‌లో నిలిచిపోయిన వెనెజువెలాకు చెందిన భారీ చమురు నౌకను అమెరికా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ట్యాంకర్‌ను కొన్ని రోజులుగా అమెరికా సైన్యం వెంబడించి, చివరకు దాని పైకి చేరుకున్నట్లు ప్రకటించింది.

# పశుసంవర్ధక శాఖ ద్వారా 150 ముస్తాబు కిట్ల పంపిణీ

.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టితో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 150 ముస్తాబు కిట్లను పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఛాంబర్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్, బీసీ హాస్టళ్లలోని విద్యార్థులకు అందజేయాల్సిన ముస్తాబు కిట్లను సంబంధిత అధికారులకు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి గోవింద నాయక్, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముస్తాబు కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. చిన్న వయసులోనే పరిశుభ్రత అలవాట్లు అలవర్చుకోవడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఎదుగుతారని పేర్కొన్నారు. ప్రతి హాస్టల్, తరగతి గదిలో "ముస్తాబు కార్నర్" ఏర్పాటు చేసి అద్దం, దువ్వెన, నెయిల్ కట్టర్, హ్యాండ్‌వాష్, శానిటైజర్ వంటి అవసరమైన వస్తువులు అందుబాటులో ఉంచాలని సంక్షేమ అధికారులను ఆదేశించారు. పరిశుభ్రత పాటించే విద్యార్థులను "పరిశుభ్రత నాయకులు"గా నియమించి, చేతులు కడుక్కోవడం, వ్యక్తిగత శుభ్రత అలవాట్లను పర్యవేక్షించే బాధ్యతలు అప్పగించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పరిశుభ్రతపై అవగాహన పొందడమే కాకుండా, ఇంటికి వెళ్లిన తర్వాత కూడా పరిశుభ్రత పాటించే విషయాలను తమ తల్లిదండ్రులకు వివరించే స్థాయికి చేరుకుంటారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# చివరి ఆయికట్టు వరకు సాగునీటిని అందిస్తున్నాం

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

ప్రాజెక్టులను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.

ప్రాజెక్టులపై అవగాహన లేకుండా మాట్లాడడం తగదు.

వైకాపా నేతలపై మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా అధ్యక్షురాలు చరిత రెడ్డి ఫైర్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



రాజకీయ ప్రయోజనాల కోసం వైకాపా నేతలు ఆడుతున్న నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని, కమిషన్ల కోసం ప్రాజెక్టుల నిర్మాణాలను గాలికొదిలేసిన వారికి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మరియు నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు.బుధవారం నంద్యాలలోని టీడీపీ కార్యాలయంలో శ్రీశైలం, నందికొట్కూరు ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర రెడ్డి, గీతా జయసూర్యలతో కలిసి వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఇసుక, మట్టి, మద్యం మాఫియాలపై ఉన్న శ్రద్ధ సాగునీటి ప్రాజెక్టులపై లేదని వారు మండిపడ్డారు. వెలుగోడు ప్రాజెక్టు ద్వారా ప్రతి అడుగును తడిపి రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అలగనూరు కరకట్ట మట్టిని సైతం వైకాపా హయాంలో అమ్ముకున్నారని ఆరోపించారు. కరకట్ట ప్రమాదంలో ఉన్నా పట్టించుకోకుండా తప్పుడు సమాచారం ఇచ్చారని, కూటమి ప్రభుత్వం వచ్చాక తక్షణ మరమ్మతులకు కోటి రూపాయలు, శాశ్వత పనుల కోసం ఇటీవల మరో రూ. 58 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం కేవలం 18 నెలల్లోనే ప్రాజెక్టుల కోసం రూ. 6600 కోట్లు మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా ప్రాజెక్టులపై అవగాహన లేని వైకాపా నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రాజెక్టుల అభివృద్ధిపై వైకాపా నేతలు చర్చకు సిద్ధమా అని బుడ్డా రాజశేఖర రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన కుప్పం వరకు సాగునీరు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని వారు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో నీటి సంఘాల చైర్మన్ రామలింగారెడ్డి, డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ చాబోలు ఇలియాస్ పాల్గొన్నారు.

# జనవరి 11న బీఎస్పీ, పిడిఎఫ్, యు ట్యూబ్ ఛానల్ జర్నలిస్ట్,దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ ధర్నా


పోరుమామిళ్ల జనవరి 7 ( పల్లె వెలుగు )

పోరుమామిళ్ల,జనవరి మండల స్థాయి నుండి గ్రామీణ ప్రాంతాలలో ఉన్న చిన్న చిన్న సమస్యలను సైతం ప్రజల దృష్టికి, అధికారులు దృష్టికి, పోలీసు దృష్టికి తీసుకొని వస్తూ నిత్యం ప్రజలలో ఉండే పిడిఎఫ్, యూట్యూబ్ ఛానల్ విలేకరుల మనోభావాలను దెబ్బతీస్తున్న కొంతమంది స్వార్ధ జర్నలిస్టుల వైఖరిని ఖండిస్తూ బద్వేల్ నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పి) అధ్యక్షులు చందులూరి బ్రహ్మయ్య ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. జనవరి 11న అంబేద్కర్ సర్కిల్లో పోరుమామిళ్లలో ధర్నా ర్యాలీ నిర్వహిస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీ బొమ్మ దగ్గర నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం కొందరు జర్నలిస్టులు పోరుమామిళ్ల మీడియాను నిట్ట నిలువునా, రెండు వర్గాలుగా చీల్చి వివక్షతను, విద్వేషాన్ని రెచ్చగొడుతున్న వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. రాజకీయ విషయాలు,రాజకీయ పక్షాల సమావేశాలు,ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజా సమస్యలను, నిత్యం మారుమూల గ్రామాల్లో ఉండే సమస్యలను సైతం ప్రజలకు చేరవేస్తూ, వస్తున్నటువంటి పిడిఎఫ్, యూట్యూబ్ ఛానల్ ను అనచి పెట్టాలని ఇటువంటి వివక్షతను రెచ్చగొట్టడం దారుణం అన్నారు. ఎంతో పెద్ద సమస్యఅని తెలిసిన ఒక చిన్న ట్రోలింగ్ వేసే కొంతమంది,చానెల్స్ వాళ్ళ యొక్క ఐడి కార్డులను అడ్డం పెట్టుకుని, చానల్లో నిర్వాహకుల యొక్క



ప్రమేయం లేకుండా సొంత నిర్ణయాలను తీసుకుంటూ, యూట్యూబ్ ఛానల్, పిడిఎఫ్ పేపర్ లు అంటూ వివక్ష చూపించడం దారుణమని అన్నారు.

## గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం– ఏ డి ఇ మధుసూదన్ రెడ్డి– రూరల్ ఏ ఇ శ్రీనివాసులు





పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి ( జనవరి 7 )

డోన్ పట్టణంలోని 132 కెవి సబ్ స్టేషన్ నందు నూతన బ్రేకర్ ఏర్పాటు చేస్తున్నందున డోన్ మండల పరిధిలోని డోన్ ఎస్టేట్, మల్కాపురం, రంగాపురం, గుటుపల్లె సబ్ స్టేషన్ లకు నేడు గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు ఏ డి ఇ మధు సుదన్ రెడ్డి మరియు రూరల్ ఏ ఇ శ్రీనివాసులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ...అలాగే డోన్ మండల లోని సబ్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాలకు తెల్లవారుజామున 4 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు మరల సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఇవ్వడం జరుగుతుందని వారు చెప్పారు.కాబట్టి విద్యుత్ వినియోగదారులు, ఫ్యాక్టరీ యజమానులు సహకరించాల్సిందిగా వారు తెలిపారు.

గురువారం 08-01-2026

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1



## ఎమ్మిగనూరు జిల్లా సాధన కమిటీ కి సంపూర్ణ మద్దతు ఇచ్చిన రాష్ట్ర ఎరుకల సేవా సంఘం

-ఉద్యమ ఉద్వృతం కి సహకారం ఇస్తూ వెన్నెటే ఉంటాం అని స్పష్టికరణ
-యెమ్మిగనూరు జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో నాలుగవ రోజుకి చేరిన దీక్షలు




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 7**
ఎమ్మిగనూరు జిల్లా కావాలని స్థానిక ఎమ్మిగనూరు ప్రధాన కూడలిలో నాలుగవ రోజుకి దీక్షలు చేరిన తరుణం లో రాష్ట్ర ఎరుకల సేవా సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎరుకల సూరి గారు మరియు సభ్యులతో కలిసి దీక్షలో కూర్చున్న ఉద్యమకారులకు పూలమాలలు వేసి సంఘీభావం తెలిపి జేఏసీ కి సంపూర్ణ మద్దత్తు ప్రకటించరు. ఎమ్మిగనూరు జిల్లా సాధన ఉద్యమం లో మా సహకారం ఉంటుంది అని ప్రభుత్వం తక్షణమే కమిటీ వేసి జిల్లా అర్హతలు పరిశీలన చేయాలనీ తెలిపారు. మౌలిక వసతులు భౌగోళిక వనరులు సమృద్ధిగా ఉండే ప్రాంతం ఎమ్మిగనూరు కావున ఎమ్మిగనూరు జిల్లాగా ప్రకటిస్తే ఐదు నియోజకవర్గాలు కూడా అభివృద్ధి తప్పకుండా జరుగుతాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ఉద్యమం ఉధృతంకి మా సహకారం ఎప్పుడూ ఉంటుందని సూరి తెలిపారు. జేఏసీ నాయకులు రాజేష్ రంగయ్య లు మాట్లాడు తూ జిల్లా ప్రకటన పై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు అని ఏ నియోజకవర్గం జిల్లా అయినా పశ్చిమ ప్రాంతం అభివృద్ధి జరుగుతుంది అని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రంగయ్య రాజేష్ చార్లెస్ చిన్ని ప్రసాద్ మరియు ఎరుకల సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు పట్టణంలోని శిల్పా ఎస్టేట్ కాలనీలో ఉన్న ఏరియా హాస్పిటల్






**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 7**
గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ & రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన స్క్రీనింగ్ మరియు ఆరోగ్య అవగాహన శిబిరంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరం ద్వారా ఎమ్మిగనూరు మండలం మరియు పట్టణానికి చెందిన మొత్తం 200 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించగా, అందులో 8 మందికి క్యాన్సర్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వారికి అవసరమైన తదుపరి వైద్యం కోసం మార్గనిర్దేశం చేయబడింది. ఈ వైద్య శిబిరం రేపు గోనెగండ్ల మరియు నందవరం మండలాలకు చెందిన ప్రజల కోసం కూడా కొనసాగించబడనుంది. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని, ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా ముందస్తు గుర్తింపు ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీ లక్ష్మణ్, డాక్టర్ రేణుక, డాక్టర్ మాన్విత, డాక్టర్ జ్యోతి, డాక్టర్ హరీష్, డాక్టర్ అబ్దుల్, డాక్టర్ సౌమ్య తదితర వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, ఏఎంసీ చైర్మన్, పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## వాగువంక పోరంబోకులపై ఉక్కుపాదం మోపిన బద్వేల్ ఆర్డీఓ చంద్రమోహన్

-భూ అక్రమార్కులపై రెవెన్యూ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తాసిల్దార్లకు ఆదేశాలు




**కలసపాడు జనవరి 7( పల్లె వెలుగు)**
బద్వేల్ డివిజన్ పరిధిలో వాగువంక పోరంబోకు భూములపై జరుగుతున్న అక్రమ ఆక్రమణలను అరికట్టేందుకు బద్వేల్ డివిజన్ రెవెన్యూ అధికారి (ఆర్డీఓ) చంద్రమోహన్ కఠిన చర్యలకు శ్రీకారం చుట్టారు. భూ అక్రమార్కులపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని స్పష్టం చేస్తూ సంబంధిత తాసిల్దార్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కలసపాడు మండలంలోని మల్లువారిపల్లె గ్రామ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 1బి లో దాదాపు 100 ఎకరాల వాగువంక పోరంబోకు భూమిని కొందరు అగ్రవర్ణాలకు చెందిన భూ అక్రమార్కులు అక్రమంగా ఆక్రమించి పంటలు సాగు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు రెవెన్యూ అధికారుల దృష్టికి వచ్చింది. ఈ భూములు గ్రామంలోని పేద ప్రజలకు, అలాగే పశువుల మేతకు కీలకమైనవిగా ఉండగా, అక్రమ ఆక్రమణల వల్ల పశువులకు గడ్డి లేకుండా పోయే పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా, పేదల భూములను కబ్జా చేస్తూ, వారిని బెదిరింపులకు గురి చేయడం, దాడులకు యత్నించడం వంటి ఘటనలు చోటుచేసుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆర్డీఓ చంద్రమోహన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, వాగువంక పోరంబోకు భూములపై ఆక్రమణ జరిగితే ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ ఎన్‌క్రోచ్‌మెంట్ యాక్ట్, 1905, రెవెన్యూ రికార్డుల చట్టం, అలాగే భారతీయ శిక్షాస్మృతి (ఖ్రాజ) సెక్షన్లు 447 (అక్రమ ప్రవేశం), 506 (బెదిరింపులు) ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించారు. అయితే, అధికారుల ఆదేశాలను ధిక్కరిస్తూ అక్రమార్కులు మళ్లీ వాగువంక పోరంబోకు భూముల్లో పైర్లు వేయడానికి సిద్ధమవుతూ రెవెన్యూ సిబ్బందిని ఇబ్బందులకు గురి చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో కలసపాడు మండల తాసిల్దార్ రెవెన్యూ యాక్ట్ ప్రకారం నోటీసులు జారీ చేసి, అక్రమ ఆక్రమణల తొలగింపుతో పాటు అవసరమైతే పంటల తొలగింపు, జరిమానాలు, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు రెవెన్యూ శాఖ కట్టుబడి ఉందని, వాగువంక పోరంబోకు భూములను ఆక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని అధికారులు మరోసారి స్పష్టం చేశారు.

## జాలమంచిలో ఘనంగా శ్రీ బంగారమ్మ అవ్వ దేవర మహోత్సవం

దేవర కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు

**ఆదోని పల్లె వెలుగు జనవరి 7**
ఆదోని మండలం, జాలమంచి గ్రామంలో శ్రీ బంగారమ్మ అవ్వ దేవర మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు గ్రామానికి విచ్చేసిన ఉమాపతి నాయుడి కి గ్రామ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## 10వేల రూపాయల విరాళంగా అందజేసిన పూర్వ విద్యార్థి



**రుద్రవరం. పల్లె వెలుగు:**
రుద్రవరం మండలం ఆలమూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు పూర్వ విద్యార్థి 10వేల రూపాయల విరాళం అందజేశారు. ఆలమూరుగ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి ఉప్పు శివ ఆట పరికరాల కొనుగోలు నిమిత్తం బుధవారం రూ.10,000/- విరాళంగా అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు సలావుద్దీన్ తెలిపారు. క్రీడల అభివృద్ధి కోసం ఆలమూరు గ్రామ ప్రజలు, పూర్వ విద్యార్థులు అందిస్తున్న సహకారం, చేయూతను హెచ్ఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ విలువైన విరాళం పాఠశాల క్రీడల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొంటూ, పాఠశాల తరపున ఉప్పు శివ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రాయలసీమకు నీరురైతులకు ఊరట:

ఏపీ కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప

**ఆదోని పల్లెవెలుగు జనవరి 7**



ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల సంక్షేమమే లక్ష్యంగా, ముఖ్యంగా రాయలసీమ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబకురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమ రైతులు తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేసిన ఆయన, ఆ పరిస్థితిని మార్చేందుకు కూటమి ప్రభుత్వం తక్కువ కాలంలోనే కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. కేవలం 18 నెలల్లోనే సుమారు రూ.3,890 కోట్ల వ్యయంతో 100 రోజుల్లో 738 కిలోమీటర్ల కాల్వల వెడల్పు పనులు చేపట్టి కృష్ణ జలాలను ఉమ్మడి కర్నూల్, అనంతపూర్, చిత్తూరు జిల్లాలకు తరలించి ప్రతి ఎకరాకు నీరు అందించాలనే దిశగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఇది రాయలసీమ చరిత్రలోనే కీలక మలుపుగా నిలుస్తుందన్నారు. అలాగే రైతులు, ప్రజలపై విద్యుత్ బకాయిల భారం పడకుండా రూ.4,500 కోట్లను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తామని సీఎం ప్రకటించడం ప్రజలకు పెద్ద ఊరటనిచ్చిందన్నారు. ప్రతి యూనిట్‌కు 13 పైసలు తగ్గిస్తూ విద్యుత్ చార్జీలను తగ్గించిన ప్రభుత్వం, 2029 నాటికి యూనిట్‌కు రూ.3.70 వరకు తగ్గిస్తామని హామీ ఇవ్వడం సంచలన నిర్ణయమన్నారు. యువ నాయకుడు నారా లోకేష్ విదేశాల్లో పర్యటించి పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించే దిశగా కృషి చేస్తున్నారని, 2029 నాటికి రెండు లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామీణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి వెనుకబడిన ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానానికి తీసుకెళ్లేలా పనిచేస్తున్నారని తెలిపారు. 2030 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాన్వి దేవేంద్రప్ప స్పష్టం చేశారు.

## పత్తికొండలో జరుగు జిల్లా సాధన సమావేశం వాయిదా

-పత్తికొండలో ఈరోజు జరగవలసిన ఆదోని జిల్లా సాధన సమావేశం శనివారానికి వాయిదా.

**ఆదోని పల్లె వెలుగు జనవరి 7**



పత్తికొండ లో ఈరోజు జరగవలసినటువంటి ఆదోని జిల్లా సాధన జేఏసి సమావేశం అనివార్య కారణాలవల్ల శనివారానికి వాయిదా. ఆదోని జిల్లా సాధన కోసం పత్తికొండ నియోజకవర్గంలో కార్యచరణ కోసం నేడు జరగవలసిన రౌండ్ టేబుల్ సమావేశం అనివార్య కారణాల వల్ల శనివారానికి వాయిదా వేయడం జరిగింది. శనివారం జనవరి 10 వ తేదిన పత్తికొండలోని సాయిబాబా ఆలయం ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమం జరుగును. కావున పత్తికొండకు సంబంధించిన ప్రజాసంఘాల నాయకులు, పార్టీలు,కుల,మత, వ్యాపార, కార్మిక, రైతు, విద్యార్థి యువజన నాయకులు భారీగా పాల్గొని ఆదోని జిల్లా సాధనలో చురుకైన పాత్ర పోషించాలని విజ్ఞప్తి. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు నూర్ అహ్మద్, నరేంద్ర యాదవ్, అయ్యాళప్ప , ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సుభాష్ మాదిగ,నాయకులు రవి, మాదాసి,మాదారి కురువ సంఘం నాయకులు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499



## గుగులోత్ ఐశ్వర్య పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించిన సర్పంచ్ కృష్ణ నాయక్

నూతనకల్ జనవరి 7 ( పల్లె వెలుగు )





భద్రాది కొత్తగూడెం జిల్లా:జూలూరు పాడు మండల పిక్ల నాయక్తండా చెందిన గుగులోత్ శ్రీను ఈజ్జి గారి కుమార్తె ఐశ్వర్య గారి మృతి చెందడంతో వారి పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన సూర్యాపేట జిల్లా, నూతనకల్ మండలం, బక్క హేమ్లు తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ గుగులోత్ క్రిష్ణ నాయక్ గారుఈ కార్యక్రమంలో మూడ్ రవీందర్ నాయక్, మూడ్ చందు నాయక్, మూడ్ శంకర్ నాయక్, మూడ్ సీతారాం నాయక్, మూడ్ వీరన్న నాయక్, మూడ్ బాలు నాయక్, మూడ్ రవి నాయక్, జాటోత్ వీరన్న నాయక్, మూడ్ మోహన్ నాయక్, పత్తులోత్ మోహన్ నాయక్, పత్తులోత్ నరేష్, శ్రీకాంత్, రాజు, కళ్యాణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'గ్రోక్' అసభ్యకర, అశ్లీల కంటెంట్‌పై 'ఎక్స్' నివేదిక




పల్లె వెలుగు జనవరి 7

సంతృప్తి చెందని కేంద్రం తొలగించాలని కేంద్రం ఆదేశాలునేటి సాయంత్రంతో గడువు ముగియడంతో నివేదిక సమర్పించిన ఎక్స్అలాంటి ఖాతాలను శాశ్వతంగా నిలిపివేసేందుకు సిద్ధమని వెల్లడిసాంకేతిక వివరణ, నిరోధించే చర్యలు లేకపోవడంతో కేంద్రం అసంతృప్తిగ్రోక్ 'ఏఐ' వేదికలో అసభ్యకర, అశ్లీల కంటెంట్‌ను తొలగించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటీసులపై 'ఎక్స్' నివేదికను సమర్పించింది. 'గ్రోక్'కు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన గడువు నేటి సాయంత్రంతో ముగిసింది. దీంతో గడువులోగా నివేదికను సమర్పించింది.'ఎక్స్' ప్లాట్‌ఫాంలోని 'గ్రోక్' ద్వారా మహిళల అభ్యంతరకరమైన చిత్రాలను అనుమతి లేకుండా రూపొందించిన, అశ్లీల కంటెంట్ కార్యకలాపాల్లో పాల్గొన్న ఖాతాలను శాశ్వతంగా నిలిపివేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఐటీ మంత్రిత్వ శాఖకు ఎలాన్ మస్క్ యాజమాన్యంలోని సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' తెలిపింది. అయితే, ఈ సమస్యకు గల కారణాలపై ఎలాంటి సాంకేతిక వివరణ లేకపోవడం, గ్రోక్ అలాంటి చిత్రాలను రూపొందించకుండా నిరోధించే చర్యలు ఈ నివేదికలో లేకపోవడంతో కేంద్రం సంతృప్తిగా లేదని తెలుస్తోంది. తదుపరి చర్యలపై కేంద్రం సమాలోచన చేస్తోందని సమాచారం.'ఎక్స్'లో అసభ్యకర కంటెంట్‌కు సంబంధించి ఫిర్యాదులు వస్తున్నాయని, వీటిపై ఆయా సామాజిక మాధ్యమ వేదికలదే బాధ్యత అని కేంద్ర ప్రభుత్వం ఇటీవల స్పష్టం చేసింది. స్థానిక ఐటీ చట్టాలను ఉల్లంఘిస్తూ రూపొందించిన, వ్యాప్తి చేసిన కంటెంట్ మొత్తాన్ని తక్షణమే తొలగించాలని పేర్కొంటూ జనవరి 2న 'ఎక్స్'కు ఆదేశాలు జారీ చేసింది. అభ్యంతరకర కంటెంట్, యూజర్లు, అకౌంట్ల పైనా చర్యలు తీసుకోవాలని, తీసుకున్న చర్యలకు సంబంధించి 72 గంటల్లో నివేదిక అందజేయాలని ఆదేశించింది.కేంద్రం చర్యల నేపథ్యంలో 'ఎక్స్' ఇటీవల కీలక ఆదేశాలు జారీ చేసింది. చట్టవిరుద్ధ కంటెంట్ రూపొందించేందుకు గ్రోక్‌ను ఉపయోగించే వారు తదుపరి పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. అదే సమయంలో నివేదికకు మరింత గడువు కోరగా, కేంద్రం సానుకూలంగా స్పందించి నేటి వరకు సమయం ఇచ్చింది.

# నూతన విగ్రహ ఆవిష్కరణ





పల్లె వెలుగు బేతంచెర్ల జనవరి 7

బేతంచర్ల పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త సహాయ గుణం దాత దివంగత నేత కీర్తిశేషులు బుగ్గన మురళీధర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమం మండల పరిధిలోని (ఆర్. యస్) రంగాపురం గ్రామంలో మద్దిలేటి నరసింహ స్వామి ఆలయానికి వెళ్లే రహదారిలో "ప్రకృతి విద్యానికేతన్ స్కూల్ నందు ఓం రాధా మురళి డెవలప్మెంట్ ఫౌండేషన్ "ఆధ్వర్యంలో కీర్తిశేషులు మురళీధర్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ పక్కిరెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతు గ్రామం డెవలప్మెంట్ కోసం ముందు చూపుతో ఆలోచనలు చేసి ఎన్నో సదుపాయాలను కల్పించిన వ్యక్తి అని గుర్తుచేశారు.తన చిన్ననాటి సమయంలో చదువు విషయం లో ఆర్థిక ఇబ్బందిలో దిక్కుతోచని స్థితిలో ఆనాటి కాలంలోనే మురళీధర్ రెడ్డి గారు తనకు మంచి మార్గం చూపించి జీవితం ఉన్నత స్థాయికి ఎదగడానికి దోహదపడిన మహోన్నత వ్యక్తి అని ఆయన వర్ధంతి సందర్భంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కార్యక్రమ నిర్వాహకులు పక్కి రెడ్డి గారు తెలిపారు. ఈ కార్యక్రమానికి కీర్తిశేషులు బుగ్గన మురళీధర్ రెడ్డి గారి సతీమణి బుగ్గన రాధా రాణి రెడ్డి, కుమారుడు బుగ్గన సంజీవరెడ్డి, కుమార్తె శ్రీ లేఖ రెడ్డి, మనవడు బుగ్గన ప్రహల్లాద సాయిరెడ్డి, కల్పనమ్మ, అపర్ణమ్మ నిరంజన్ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఆత్మీయుల చేతుల మీదుగా విగ్రహ ప్రారంభోత్సవాన్ని నిర్వహించి బుగ్గన మురళీధరరెడ్డిగారివిగ్రహానికిపూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ఐదు నియోజకవర్గాల ప్రజల ఆకాంక్ష మేరకు ఆదోని జిల్లా కావాల్సిందే





**-ఆదోని జిల్లాపై కూటమి ప్రభుత్వం స్పందించకపోతే ప్రత్యక్షంగా దీక్ష శిబిరాల్లో పాల్గొంటావైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి**

ఆదోని పల్లె వెలుగు జనవరి 7

ఆలూరు నియోజకవర్గంలో ఆదోని జిల్లా సాధన కోసం 27 రోజులపాటు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని బుధవారం వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి పాల్గొని సంఘీభావం తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా సీనియర్ నాయకులు పచ్చర్లపల్లి రాఘవేందర్ రెడ్డి ఉద్యమ తోడ్పాటుకు 10వేల రూపాయలు ఆదోని జిల్లా సాధన సమితి ఆలూరు జేఏసీ కమిటీ వారికి అందించారు, అనంతరం వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఐదు నియోజకవర్గాలు అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా కావాల్సిందేనని ఆదోని జిల్లా అయితే దాదాపు ఆలూరు నియోజకవర్గం నుండి 150 కిలోమీటర్ల లో ఉన్న కర్నూల్ కు వెళ్లి అత్యవసర వైద్య సేవలు అందక అనేక మంది మరణిస్తున్నారని, అదే ఆదోని జిల్లా అయితే మెరుగైన విద్యా వైద్యం 30 కిలోమీటర్ల లోపే అందుతుందని, ఆయన తెలిపారు, అలాగే విద్యార్థులు చదువు కొరకు ఎక్కడికి వెళ్లాల్సిన పని లేదని మన దగ్గర ప్రాంతంలో ఉన్నత చదువుల కోసం అనేక కాలేజీలు ఏర్పాటై, పారిశ్రామిక ఉద్యోగ అవకాశాలు కూడ ఆదోని జిల్లా అయితే మెండుగా ఉంటాయని, ఆదోని జిల్లా అయితే దాదాపు అన్ని కార్యాలయాలు మనకు దగ్గరలో ఉంటాయని ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకు అందుతాయని ప్రజా సమస్యలు నేరుగా ప్రభుత్వానికి కూడా తెలుస్తాయని, ఏది ఏమైనా ఆదోని జిల్లా కోసం ఆలూరు నియోజకవర్గంలోని 6 మండలాల నుండి దీక్ష శిబిరాల్లో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నారని అవసరమైతే ప్రత్యక్షంగా దీక్షలో పాల్గొంటారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో పచార్లపల్లి రాఘవేంద్ర రెడ్డి, కమ్మర్చేడు మల్లికార్జున రెడ్డి, వెంకట రెడ్డి, నారాయణ రెడ్డి, మోహన్ రెడ్డి, అనిల్ రెడ్డి, ప్రహ్లాద రెడ్డి, శివా రెడ్డి, నాయకులు,కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

# ఆదోని జిల్లాగా ప్రకటించాలి

**పత్తికొండ జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రము ఇచ్చిన జేఏసీ నాయకులు**

ఆదోని పల్లె వెలుగు జనవరి 7



ఆదోని రెవిన్యూ డివిజన్ ను జిల్లా గా ప్రకటించాలని ఆదోని జిల్లా సాధన(ఆదోని, ఆలూరు, మంత్రాలయం, పత్తికొండ ఎమ్మిగనూరు),జాయింట్ యా క్షన్ కమిటీ నాయకులు పి.కోదండ, దస్తగిరి నాయుడు విజ్ఞప్తి.అయ్యా గౌరవనీయులైన ముఖ్యమంత్రి మీరు పరిపాలన వికేంద్రీకరణ కొరకు మన ఆంధ్ర రాష్ట్రం నందు 26 జిల్లాలను 32 జిల్లాలుగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ రెండు జిల్లాలు మాత్రమే ప్రకటించారు. కానీ ఆదోని రెవెన్యూ డివిజన్ న్ను కూడా జిల్లాగా ఏర్పాటుచేయాలన్న ఆవశ్చక త ఎంతో ఉంది. గతంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి జిల్లాల పునర్విభజన శాస్త్రీయ పద్ధతిలో జరిగింది. పార్లమెంట్ వారీగా జిల్లాలను ఏర్పాటు చేస్తాం అని చెప్పారు, కానీ అందులోరా యలసీమ, కర్నూలు జిల్లాలో రెండు జిల్లాలను ప్రకటించారు, కానీ ఆదోని రెవెన్యూ డివిజన్ ను జిల్లా గా ఏర్పాటు చేయడం కూడా ఎంతో ఆవశ్యకత ఉంది. గతంలో జిల్లాల పునర్విభజన శాస్త్రీయపద్ధతి లో జరగకుండా ఆశాస్త్రీయ పద్ధతిలో జరిగింది పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా కేవలం ఇరవై ఆరు జిల్లాలు మాత్రమే చేసి వెనుకబడిన ప్రాంతాలకు తీవ్ర అన్యాయం చేశారు. అందులో ఆదోని డివిజన్ అత్యంత వెనుకబడిన ప్రాంతం అయినా కూడా ఆదోని ని జిల్లా గా ప్రకటించలేదు. ఈ ఆదోని గతంలోనే వాణిజ్య పరంగా రెండో ముంబై గా ప్రసిద్ధిగాంచింది అలాగే మిల్లులు కూడా ఉన్నాయి. అలాంటి అభివృద్ధి గల ఆదోని ఈరోజు అంధకారంలో నెట్టబడింది కావున ఆదోనిని వెంటనే జిల్లాగా ప్రకటించి అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేయడమైనది ఈఆదోని డివిజన్ నందు ఉన్న ఐదు తాలూకాల (ఆదోని, ఆలూరు, మంత్రాలయం, పత్తికొండ ఎమ్మిగనూరు), నందు అభివృద్ధి చేయడాని కి అన్ని రకాలుగా భౌగోళిక విస్తీర్ణం, నిధులు నిక్షేపాలు ఐతేనేమి, పరిశ్రమలు సాగునీరు తాగునీరు అనియు కూడా సమృద్ధిగా ఉన్నాయి. కావున ఆదోని జిల్లాగా ప్రకటించి ఇవన్నియు అభివృద్ధి చేస్తే విద్యా, వైద్య ఉపాధి వ్యవసాయము సాగునీరు, తాగునీరు, పరిశ్రమలు, ప్రాజెక్టులు, నిర్మిస్తే ఆదోని డివిజన్ అభివృద్ధి చెందుతుందని కోరారు ఆదోని జిల్లా కేంద్రంగా చేస్తే ఈ 5 తాలూకాలకు కేంద్రం గా 50 కి.మీ దూరం మాత్రమే ఉంటుంది. లేకపోతే అదోని నుండి కర్నూలు జిల్లాకి పోవాలంటే ప్రతి తాలూక చివరి అంచు నుండి 160 కిలోమీటర్ల దూరం ఉంది రవాణా సౌకర్యము కర్నూలు పోవాల ంటే మూడు నుంచి నాలుగు గంటల సమయం పడుతుంది ఆరోగ్యరీత్యా కొంత మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు కోల్పోతున్నారు అలాగే ఇతర ప్రాంతాలకు నగరాలకు 60శాతం పైగా వలస వెళ్తున్నారు ఇవన్నీ అరికట్టాలంటే, ఆదోని కి పూర్వవైభవం రావాలి అంటే ఆదోని జిల్లాగా ఏర్పడాలి.కావున ఆదోని కూడా జిల్లాగా ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఆదోనిని జిల్లాగా ఏర్పాటు చేస్తే ఆదోని రెవెన్యూ డివిజన్ ప్రజలందరూ మీ ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉంటారు ప్రభుత్వం పేరు ప్రజలందరూ శాశ్వతంగా గుర్తుంచుకుంటారు కావున ఆదోని రెవెన్యూ డివిజన్ ను జిల్లాగా ప్రకటిస్తారని ఆశిస్తూ ఆదోని డివిజన్ ప్రజలందరూ ఎదురు చూస్తున్నాం.

# శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా






-కీ. శే. బీవీ మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన ఒంగోలు ఎద్దుల బలప్రదర్శన పోటీల్లో రెండవ రోజు ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 7

రాష్ట్ర స్థాయిలో ప్రసిద్ధిగాంచిన ఒంగోలు ఎద్దులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఉత్తమ జాతి ఎద్దులు ఈ బలప్రదర్శనలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమం రైతులకు ఎంతో ఉత్సాహాన్ని, ఆనందాన్ని కలిగించేదిగా ఉండగా, పెద్ద సంఖ్యలో రైతులు, చాలా ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నెముకలని, వారి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తూ రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తోందని తెలిపారు. రైతులకు అండగా ప్రభుత్వం ఎల్లప్పుడూ నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు, పశుపోషకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పత్తి రైతులకు మద్దతు ధర అందించడం లో ప్రభుత్వం వైఫల్యం





ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మద్రి రెడ్డి వెంకట్ రెడ్డి

ఆదోని పల్లె వెలుగు జనవరి 7

కర్నూలు జిల్లా ఆదోని వ్యవసాయ మార్కెట్ ను అఖిల భారత రైతు సమాఖ్య ప్రతినిధి వర్గం ఈ రోజు సందర్శించింది పత్తి యార్డులో ఉన్న రైతుల పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడి రైతులకు లభిస్తున్న ధరలను రైతు లు చెల్లిస్తున్న మార్కెట్ ఖర్చులను నాయకులు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మద్రి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఆదోని వ్యవసాయ మార్కెట్ లో కి రైతులు సుమారు 10 లక్షల క్వింటాల అమ్మకానికి తీసుకువస్తే 4 లక్షల 30 వేల క్వింటాలకు మాత్రమే సీసీఐ ద్వారా ప్రభుత్వ మద్దతు ధర అందించి సుమారు 6 లక్షల క్వింటాలకు పత్తి ని ప్రవేట్ వారికి అప్పగించి ప్రభుత్వ వైఫలాన్ని చాటుకున్నది అని వెంకట్ రెడ్డి ఆరోపించారు సీసీఐ వారూ వారి కొనుగోళ్లు గతం కన్నా 3 రెట్లు పెరగడం శుభ సూచికమే గాని ఆ కొనుగోలు 100 శాతానికి పెంచాలంటే వ్యవసాయ మార్కెట్లో నుండి సీసీఐ వారు కొనుగోలు చేసే విధంగా అవకాశం కల్పించాలి మరొపక్కన సీసీఐ వారికి జిన్నింగ్ మిల్లు లను 25 కు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ జాతీయ కార్యదర్శి మోర్తాల చంద్రరావు, ఉడుముల బాలారెడ్డి, మదిశెట్టి అరుణ్ కుమార్, తిరుపతి, ఉదయ్ కుమార్, నాయకులు మార్కెట్ యార్డ్ అధికారులను, సీసీఐ అధికారులను వెంటబెట్టుకొని సీసీఐ ద్వారా నడిచే జిన్నింగ్ మిల్లు ను సందర్శించి రైతుల సమస్యలపైన అడిగి తెలుసుకున్నారు ఈకార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు నాగరాజు, అఖిల్ ఆర్యన్,సందీప్ అశోక్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలతో -రైతుల కళ్ళలో ఆనందం-

-జగన్ ఫోటోల పిచ్చితో రాష్ట్రం సర్వనాశనం-రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ధ్వజశీ-పట్టాదారు పాస్‌పుస్తకాలు రైతుల ఇళ్లకే పంపిణీ

అమరావతి, పల్లె వెలుగు:జనవరి 7:

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలన్నింటికి ప్రజల మద్దతు వెల్లు వెత్తుతోందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన బాట పట్టించి, రాజముద్రతో రైతులకు వారి పేర్లతో కొత్తగా జారీ చేస్తున్న పట్టాదారు పాసుపుస్తకాల తో రైతుల్లో ఆనందం నెలకొని ఉందని బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏడాదిలోనే రెవెన్యూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. ఐదేళ్ల జగన్ ప్రభుత్వ హయాంలో రీసర్వే పేరుతో రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారని మంత్రి ధ్వజమెత్తారు.జగన్ బొమ్మల తో ముద్రించిన పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేసి వ్యవస్థను రాజకీయ ప్రచారానికి ఉపయోగించుకోవడమే కాకుండా, రాష్ట్ర ఖజానాకు తీరని నష్టం కలిగించి, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. రీసర్వే ప్రక్రియలో హద్దురాళ్ల ఏర్పాటు పేరుతో వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, హద్దురాళ్లపై కూడా ఫోటోలు ముద్రించి తన బొమ్మల పిచ్చిని జగన్ ప్రజల నెత్తిన రుద్ది పైశాచికత్వం తో ప్రవర్తించిన తీరు క్షమించరానిదని అన్నారు. రాష్ట్రంలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని, జనవరి 2 నుంచి 9 వరకు గ్రామసభల ద్వారా పంపిణీ జరుగుతున్నదని తెలిపారు. ఇందులో భాగంగా నంద్యాల జిల్లాలో 51,017,తాను ఇన్చార్జి మంత్రిగా ఉన్న నెల్లూరు జిల్లాలో 93,986రాజముద్ర పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు. ఇప్పటి వరకు నెల్లూరు జిల్లాలో 24864, నంద్యాల జిల్లాలో 21470 కొత్త పాస్ పుస్తకాలు




పంపిణీ చేసినట్లు మంత్రి ఫరూక్ తెలిపారు. కొత్త పాస్‌పుస్తకాలు ప్రభుత్వ రాజముద్రతో పాటు క్యూ ఆర్ కోడ్‌తో, దేశంలో ఎక్కడా లేని విధంగా ఆధునిక సాంకేతికతతో ముద్రించడం జరిగిందన్నారు. రైతులు క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే భూమికి సంబంధించిన పూర్తి వివరాలు కనిపిస్తాయని, ఏవైనా తప్పులు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేస్తే ఉచితంగా సరిదిద్దుతూ కొత్త పాస్‌పుస్తకాలు జారీ చేయడం జరుగుతుందన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకొని, భూసర్వే పూర్తైన తర్వాత పాస్‌పుస్తకాలను నేరుగా రైతుల ఇళ్లకు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పంపిణీ చేస్తున్నట్టు మంత్రి ఫరూక్ తెలిపారు.

# సంక్రాంతి పతంగుల పండుగకు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

-జనవరి 14న ప్రసాద్ ఐమాక్స్ సమీపంలో వేడుకలు ముఖ్య అతిథిగా హాజరు కావాలని వినతి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ నేతృత్వంలో ఆహ్వానం

-హైదరాబాద్, జనవరి 7 పల్లె వెలుగు



సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నగరంలో నిర్వహించనున్న పతంగుల పండుగ వేడుకలకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్తో కలిసి ఆహ్వానించారు.జనవరి 14న హైదరాబాద్‌లోని ప్రసాద్ ఐమాక్స్ పక్కన ఈ పతంగుల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నగరవాసులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంక్రాంతి సంబరాలను ఆనందంగా జరుపుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంప్రదాయ పద్ధతిలో ఆహ్వానం అందజేసి, పతంగుల పండుగ ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ప్రాధాన్యతను మరింతగా ప్రజలకు చాటేలా కార్యక్రమం ఉండబోతుందని వివరించారు.నగరంలో సంక్రాంతి పండుగ వాతావరణాన్ని ఉత్సవంగా మార్చే ఈ పతంగుల వేడుకలు హైదరాబాద్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని, ముఖ్యమంత్రి హాజరు వేడుకలకు మరింత శోభనిచ్చే అంశమవుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఖరీదైన అబద్ధం ఏసీబీ చిక్కిన కర్నూలు మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.!

అరెస్ట్ భయం చూపి రూ. 30 వేలు వసూలు చేస్తూ పట్టుబడ్డ కిరణ్ కుమార్
లేని కేసు ఉన్నట్టు చెప్పి బ్లాక్ మెయిల్..
అడ్డంగా బుక్కైన వైనం
ఇంటి వద్దే వల పన్ని పట్టుకున్న ఏసీబీ డీఎస్పీ సోమన్న బృందం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



రక్షణ కల్పించాల్సిన పోలీసే.. భక్షకుడిగా మారి సామాన్యుడిని భయపెట్టి లంచం డిమాండ్ చేసిన ఘటన కర్నూలులో సంచలనం సృష్టించింది. కర్నూలు మహిళా పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్.ఐ. కిరణ్ కుమార్, ఒక బాధితుడిని అక్రమంగా భయపెట్టి లంచం తీసుకుంటూ ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) అధికారులకు చిక్కారు.అసలేం జరిగిందంటే?నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం యనకండ్ల గ్రామానికి చెందిన శివనాగిరెడ్డి పై అతని భార్య మహిళా పోలీస్ స్టేషన్‌లో వేధింపుల ఫిర్యాదు చేసింది. ఈ కేసును డీల్ చేస్తున్న ఎస్.ఐ. కిరణ్ కుమార్, శివనాగిరెడ్డిలో భయం పుట్టించేందుకు ఒక భారీ స్కెచ్ వేశారు. శివనాగిరెడ్డిపై కేవలం వేధింపుల కేసు మాత్రమే ఉంటే.. ఏకంగా 'హత్యా యత్నం' (ఞవఎజ్ఞ శ్ వీబతీఎవతీ) కేసు నమోదైందని, వెంటనే అరెస్ట్ చేసి జైలుకు పంపుతానని అబద్ధం చెప్పి బెదిరించారు.రూ. 30 వేల డీల్.. ఇంటి వద్దే సీన్!అరెస్ట్ నుంచి తప్పించుకోవాలంటే రూ. 30 వేలు లంచం ఇవ్వాలని ఎస్.ఐ. డిమాండ్ చేశారు. నిస్సహాయ స్థితిలో ఉన్న శివనాగిరెడ్డి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. పక్కా వ్యూహంతో ఏసీబీ డీఎస్పీ సోమన్న బృందం నిఘా పెట్టింది. మంగళవారం ఎస్.ఐ. కిరణ్ కుమార్ తన నివాసం వద్ద శివనాగిరెడ్డి నుంచి లంచం డబ్బులు తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఖంగుతిన్న ఎస్.ఐ... అరెస్ట్ ఖాయం!నిందితుడి నుంచి రసాయనాలు పూసిన నోట్లను స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు, ఎస్.ఐ. చేతులను పరీక్షించగా పాజిటివ్ అని తేలింది. లేని సెక్షన్లను ఉన్నట్టు చెప్పి, భయపెట్టి వసూళ్లకు పాల్పడటం తీవ్రమైన నేరమని డీఎస్పీ సోమన్న తెలిపారు. ఎస్.ఐ. కిరణ్ కుమార్‌పై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ దాడితో కర్నూలు పోలీస్ శాఖలో ఒక్కసారిగా కలకలం రేగింది.ముఖ్య గమనిక: ఏవైనా ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 14400 కు ఫిర్యాదు చేయాలని అధికారులు కోరారు.

# ఎస్ ఎస్ ట్యాంకును పరిశీలించిన ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ

బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 6 :



నంద్యాల గ్రామీణ నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి మంగళవారం బండి ఆత్మకూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పంపింగ్ కు సంబంధించిన విద్యుత్ మోటార్లను ఆయన పరిశీలించారు. నీటి సరఫరా విషయంపై సంబంధిత సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. నీటి సరఫరా విషయంలో అంతరాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని అక్కడి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. నీటి సరఫరా విషయంలో అంతరాయం ఏర్పడినప్పుడు తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి వెంట అసిస్టెంట్ ఇంజనీరు లక్ష్మీనరసింహతో పాటు సిబ్బంది ఉన్నారు.

# ఆదోని జిల్లా సాధనకు పద్ధతి ఇవ్వండి

-ఆదోని జిల్లా సాధన పోరాటానికి మద్దతు కోరుతూ ఆదోని జిల్లా సాధన జేఏసి నాయకులు.

ఆదోని పల్లె వెలుగు జనవరి 6



నేడు పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ కలవటానికి వారి కార్యాలయానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే అందుబాటు లేకపోవటంతో ఎమ్మెల్యే కార్యాలయంలో టిడిపి సీనియర్ నాయకులు నరసింహ చౌదరి కలిసి ఆదోని జిల్లా సాధన వల్ల పత్తికొండ ప్రజలకు కలిగే లాభాలు, ఆదోని ప్రాంత అభివృద్ధి, సమస్యల పరిష్కారం గురించి వివరిస్తూ వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు రఘురామయ్య, అశోకానంద రెడ్డి, నూర్ అహ్మద్, నరేంద్ర యాదవ్, అయ్యాళప్ప, షకీల్, కృష్ణ మూర్తి గౌడ్ పాల్గొన్నారు పత్తికొండ లో ఆదోని జిల్లా సాధన జేఏసి ఏర్పాటు ఉద్యమ నిర్మాణం కోసం పత్తికొండకు చెందిన ప్రముఖులు, పార్టీలు,వ్యాపార, కుల,కార్మిక, రైతు,వృత్తిదారుల వివిధ ప్రజా సంఘాల నాయకులతో, ఉద్యమ కారులతో జనవరి ఏడవతేది బుధవారం రోజు ఉదయం పది గంటలకు పత్తికొండ లోని సాయిబాబా ఆలయం వద్ద ఆదోని జిల్లా సాధన జేఏసి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించటం జరుగుతోంది, దీనికి అందరూ ఆహ్వానితులే.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
గురువారం 08-01-2026

# క్యాబ్ డ్రైవర్లకు రోడ్డు భద్రతల గురించి సూచిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం



**సూర్యాపేట జనవరి 07 పల్లె వెలుగు**
సూర్యాపేట జిల్లా కేంద్రం లో బుధవారం ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు క్యాబ్ డ్రైవర్లను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకుని రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం సూర్యాపేట కొత్త బస్ స్టాండ్ సమీపంలో క్యాబ్ డ్రైవర్లు , విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ, క్యాబ్ డ్రైవర్లు రోజూ అనేకమంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేయాల్సిన బాధ్యత కలిగి ఉంటారని, అందుకే వారు ట్రాఫిక్ నిబంధనలను మరింత కట్టుదిట్టంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు.ముఖ్యంగా హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వాహనాల ఫిట్‌నెస్‌పై శ్రద్ధ వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో క్యాబ్ డ్రైవర్ల పాత్ర కీలకమని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా క్యాబ్ డ్రైవర్లలో బాధ్యతాయుత డ్రైవింగ్ పై చైతన్యం కలిగించడమే లక్ష్యమని పోలీసులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




**భద్ర బోయిన సైదులు**

**సూర్యాపేట జనవరి 07 పల్లె వెలుగు**
:తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని బీసీ జేఏసీ సూర్యాపేట జిల్లా కన్వీనర్ భద్ర బోయిన సైదులు తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి 10వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన తెలంగాణ ఉద్యమకారుల మహాసభకు బీసీ జేఏసీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఎందరో ఉద్యమకారుల రక్తంతో రాసిన చరిత్ర త్యాగాలతో నిండిన ఉద్యమం ఆత్మ బలిదానాలతో సాధించిన విజయం తెలంగాణ రాష్ట్ర సాధన అన్నారు. తొలి దశ,మలి దశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు సుమారుగా 1500 కుటుంబాలు అమరులయ్యారని గుర్తు చేశారు. సాధించుకున్న తెలంగాణలో ఉద్యమకారులను ఏ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. తమ జీవితాలని పణంగా పెట్టి తెలంగాణ ఉద్యమం కొరకు పోరాడిన ఎందరో ఉద్యమకారులకు ఆర్థిక భద్రత లేక కుటుంబ జీవనాన్ని సాగించుకోలేక ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యమకారులను ఆదుకోవాలని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని పక్షంలో రానున్న రోజుల్లో టి యు జెఎసితో కలిసి బీసీ జేఏసీ కూడా ప్రతి ఉద్యమంలో ముందుండి పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈనెల 10న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఎసి జిల్లా నాయకులు నాగరాజు ,ముత్యం నాగేంద్రబాబు ,శ్యామ్ ,యోగి ,నరేష్ ,శ్యామ్, కొమ్ము నాగయ్య ,ఎస్కే సయ్యద్,కట్ట రాజు, మెడబోయిన గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నివారణకు పటిష్ట, తక్షణ చర్యలు తీసుకోవాలి







**-జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
జిల్లాలో జాతీయ రహదారులపై జరుగుతున్న రహదారి ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించేందుకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. పోలీసు అధికారులు గుర్తించిన బ్లాక్ స్పాట్లలో వెంటనే స్పీడ్ బ్రేకర్లు, రహదారి సూచిక బోర్డులు, స్పీడ్ గన్స్, పవర్‌ఫుల్ బ్లింకర్లు ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం (జనవరి 1 నుండి 31 వరకు)లో భాగంగా జిల్లా రహదారి భద్రతా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఆర్ & బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, ఏఎస్పీ మంద జవాలి అల్ఫోన్స్, డీటీసీ శివారెడ్డి, ఆత్మకూరు డీఎస్పీ రామంజీ నాయక్, ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ కుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌హెచ్-40, 44, 340సి, 167కే రహదారులపై తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా పోలీసు శాఖ గుర్తించిన యాక్సిడెంట్ జోన్లలో తక్షణ భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రమాదాలకు ప్రధాన కారణాలైన అతివేగం, రాంగ్ రూట్ ప్రయాణం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి అంశాలపై కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్‌హెచ్-40లోని సోమయాజులపల్లె, ఆళ్లగడ్డ, చాబోలు జంక్షన్‌ల వద్ద ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, అక్కడ సరైన సర్వీస్ రోడ్లు, స్పీడ్ కంట్రోల్ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే తమ్మరాజుపల్లె ప్రాంతం ప్రమాదాల కేంద్రంగా మారినందున అక్కడ తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్‌హెచ్-340సి మండ్లెం నుంచి ఆత్మకూరు వరకు రహదారి నిర్మాణం పూర్తైనప్పటికీ, అండర్‌పాసులు, సర్వీస్ రోడ్లు లేని కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గోడౌన్లకు వెళ్లేందుకు ఎక్కువ దూరం తిరగాల్సి వస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎన్‌హెచ్ అధికారులను ఆదేశించారు.రహదారి ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి రెండు కిలోమీటర్లకు ఏర్పాటు చేసిన ఎస్ఓఎస్ బాక్సులు అత్యవసర సమయాల్లో టోల్ ప్లాజా ఎమర్జెన్సీ సిబ్బందికి సమాచారం అందించడంలో కీలకంగా ఉపయోగపడతాయని తెలిపారు. ఎన్‌హెచ్-40లో తగిన విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, వెంటనే రహదారి లైటింగ్, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదే విధంగా ఎన్‌హెచ్-44లో సర్వీస్ రోడ్లు, విద్యుత్ సరఫరా, పచ్చదనం అభివృద్ధి చేయాలని సూచించారు. రానున్న మహాశివరాత్రి పర్వదినం దృష్ట్యా శ్రీశైలం వెళ్లే ఘాట్ రోడ్డు ప్రాంతాల్లో రోడ్డు మిర్రర్లు, స్పీడ్ బంప్స్ ఏర్పాటు చేసి భద్రతను మరింత పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా విద్యార్థి బస్సుల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని, ఆయా బస్సుల్లో కేవలం విద్యార్థులే ప్రయాణించే విధంగా పర్యవేక్షణ పెంచాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. గత గణాంకాలను ప్రస్తావిస్తూ, 2024 సంవత్సరంలో 542 ప్రమాదాలు జరిగి 271 మంది మృతి చెందగా, 2025 సంవత్సరంలో 567 ప్రమాదాలు జరిగి 296 మంది మృతి చెందినట్లు తెలిపారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని 2026లో ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించేందుకు కఠిన చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ, ఎన్‌హెచ్-40లో చీకటి కారణంగా ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, తక్షణమే విద్యుత్ సరఫరా మెరుగుపరచాలని సూచించారు. అలాగే ఎన్‌హెచ్-340సి వద్ద డ్రమ్స్ ఏర్పాటు వల్ల ప్రమాదాలు జరిగిన నేపథ్యంలో, అక్కడ ప్రత్యేకంగా భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గిద్దలూరు, ప్యాపిలి ఘాట్ రోడ్డు మార్గంలో కూడా ప్రమాద నివారణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ రహదారులకు అనుసంధానమయ్యే మార్గాల్లో స్పీడ్ బ్రేకర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిటిసి శివారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, డీఈఓ జనార్ధన్ రెడ్డి, డీఎంహెచ్ఓ వెంకటరమణ, ఎన్‌హెచ్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో బీఆర్ఎస్ నూతన సర్పంచుల అభినందన సభ

**-కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు**

**-యూరియా కొరత, గ్యారెంటీల వైఫల్యంపై ప్రశ్నలు**

**-బీఆర్ఎస్ పాలనలోనే రైతులకు భరోసె**

**జనవరి 07 :పల్లె వెలుగు**
ఖమ్మం నగరంలో నిర్వహించిన బీఆర్ఎస్ నూతన సర్పంచులు, ఉప సర్పంచుల అభినందన సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులకు యూరియా కొరత లేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులు లైన్లలో నిలబడే పరిస్థితి వచ్చిందని అన్నారు.యూరియా దుకాణాల్లో లేకపోతే యాప్‌లలో ఎలా కనిపిస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కంటే కూల్చివేతలు, ఎగవేతలే ఎక్కువగా కనిపిస్తున్నాయని విమర్శించారు. కౌలు రైతులకు ఇవ్వాల్సిన సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఏమయ్యాయని నిలదీశారు. రెండేళ్ల పాలనలో ఒక్క స్పష్టమైన అభివృద్ధి కార్యక్రమం కూడా చూపించలేకపోతున్నారని అన్నారు.ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో కేసీఆర్ పని చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఇదే జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ, రైతులకు యూరియా అందించలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. కమీషన్ల కోసమే మంత్రులు పనిచేస్తున్నారని, 30 శాతం ట్యాక్స్ నడుస్తోందని ఆరోపించారు.ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలను భద్రంగా ఉంచుకుంటామని చెప్పిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రెండేళ్లు గడిచినా



గ్యారెంటీలు అమలు కాలేదని అన్నారు. ఇది సర్వభ్రష్ట ప్రభుత్వమని కేటీఆర్ తీవ్రంగా వ్యాఖ్యానించారు.ఈ సభలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా నాయకులు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ బలమైన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# జమ్మికుంటకు క్రీడా మౌలిక వసతుల వరం



**జనవరి 07:పల్లె వెలుగు**
డిగ్రీపీజీ కాలేజీ స్థలంలో స్టేడియం, సింథటిక్ ట్రాక్– కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.6.5 కోట్ల నిధుల మంజూరు త్వరలో టెండర్లు, పనుల ప్రారంభంజమ్మికుంట, జమ్మికుంట డిగ్రీ అండ్ పీజీ కాలేజీ స్థలంలో స్టేడియం, సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.6.5 కోట్ల నిధులు మంజూరు చేయడంతో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి మార్గం సుగమమైంది. ఈ నేపథ్యంలో కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ స్థానిక ఆర్డీవో, తహసీల్దార్, కాలేజీ ప్రిన్సిపాల్‌తో కలిసి ప్రతిపాదిత ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా స్టేడియం నిర్మాణానికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై కాలేజీ ప్రిన్సిపాల్, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి సూచనలు, అవసరాలను తెలుసుకున్నారు. విద్యార్థులు, యువతకు క్రీడల్లో మెరుగైన అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మాదిరిగా మాటలకే పరిమితమైన ప్రభుత్వం కాదని, నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పనిచేసే ప్రభుత్వమని స్పష్టం చేశారు. స్టేడియం, సింథటిక్ ట్రాక్ కోసం ప్రతిపాదనలు అందిన వెంటనే కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.నిధులు మంజూరైన నేపథ్యంలో త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే జమ్మికుంట ప్రాంతంలో క్రీడా సంస్కృతి మరింత బలోపేతం అవుతుందని, యువత రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపేందుకు ఇది దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి:




**జనవరి 07 :**
రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలకు నామినేటెడ్ పద్ధతి ద్వారా కమిటీలను నియమించాలని ఆలోచనను విరమించుకొని ప్రజాస్వామ్యహితంగా సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన రైతు సంఘ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో శంకర్ రెడ్డి మాట్లాడుతూ నామినేటెడ్ పద్ధతి వలన సహకార సంఘాలు నిర్వీర్యం చెందుతాయనిసహకార వ్యవస్థకే ప్రమాదం ఏర్పడుతుందని రైతులకు సంబంధం లేని వారు కమిటీలలోకి వచ్చి రైతాంగాన్ని ఆదుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని దీనివల్ల చిన్న సన్నకారు రైతులకు తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడతాయని పేర్కొన్నారు. యాసంగి సీజన్ ప్రారంభమై నాట్లు కూడా ముగింపు దిశకు వస్తున్నాయని రైతుల ఖర్చులకు ఉపయోగపడే రైతు భరోసా నేటికి విడుదల కానందున రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారం ఆశ్రయించి తీవ్రంగా నష్టపోతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే యాసంగి కారుకు రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతుల ఖాతాలో జమ చేసి ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దోపిడి నుండి కాపాడాలని కోరినారు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న బోనస్ రైతులు అందరికీ అన్ని రకాల ధాన్యాలకు వేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులుమేదరమట్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా సహాయ కార్యదర్శిఎస్ కె సైదా,దుగ్గి బ్రహ్మం, పల్లా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# టి యు జేఏసీ మహాసభకు ఆరాధ్య పౌండేషన్ సంఘీభావం

**ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొడుగు శ్రీధర్**

జనవరి 07 పల్లె వెలుగు




ఉద్యమకారుల ను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 10న తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ, ఆధ్వర్యంలో జరిగే మహాసభకు ఆరాధ్య ఫౌండేషన్ సంఘీభావం, తెలుపుతున్నట్లు ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొడుగు శ్రీధర్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ , కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అధికారిక మ్యానిఫెస్టో ప్రకటించి , అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను ఆదుకుంటామని చెప్పి ఆచరణలో జాప్యం చేస్తూ, నేటికీ ఆదుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తాడోజు వాణి, సీఈవో తాడోజు శ్రీకాంత్ రాజు, ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను 12 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సాధనలో ఆరాధ్య ఫౌండేషన్ సంస్థ చైర్మన్ ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్ గా ఉన్నప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి గన్ పార్క్ వరకు 2000 మంది విద్యార్థులతో పాదయాత్ర నిర్వహించి తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను చాటి చెప్పారని అన్నారు. తెలంగాణ విద్యార్థి ఘనపరిషత్తు రాష్ట్ర అధ్యక్షులుగా కూడా పని చేశారని చెప్పారు. ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమంలో అమరులైన కాసోజు శ్రీకాంత్ చారి, కొండేటి వేణుగోపాల్ రెడ్డి, కానిస్టేబుల్ కృష్ణయ్య వంటి ఎందరికో ఆర్థిక సహాయం చేసిందని తెలిపారు. నేపథ్యం కలిగిన డాక్టర్ వాణి , సీఈఓ తాడోజు శ్రీకాంత్ రాజుల ఆదేశం మేరకు రాష్ట్ర కమిటీ ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు .కార్యక్రమంలో మైనార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎస్, కె, సయ్యద్, ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర నాయకులు దారా శ్రీనివాస్, దువ్వ గిరి, ధరావత్ శంకర్, ఆరే శేఖర్ రెడ్డి, బద్రి గౌడ్, సిరివెళ్ల శ్రీనివాస్, బుర్రి శరత్, యూసుఫ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ఓటర్ జాబితాను రూపొందించాలి:

**కలెక్టరేట్ జనవరి 07 పల్లె వెలుగు**




మున్సిపాలిటీలలో ముసాయిదా ఓటర్ జాబితా పై స్వీకరించిన పిర్యాదులను క్షేత్ర స్థాయి లో పర్యటిస్తూ పరిష్కరించి ఓటర్ జాబితా రూపొందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫిరెన్స్ హాల్ లో మంగళవారం గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులతో,మున్సిపల్ కమిషనర్లు, సిబ్బందితో ఓటర్ జాబితా తయారిపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీలలోని 141 వార్డులలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ జాబితాను రూపొందించి జనవరి 1 న వార్డుల వారీగా ప్రకటించటం జరిగిందని ఈ ముసాయిదా జాబితాపై ఇప్పటికే సోమవారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించామని ,వచ్చినవి వచ్చినట్టుగా పరిష్కరించి ఈనెల 10వ తేదీన మున్సిపాలిటీలలో వార్డుల వారీగా తుది ఓటర్ జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు.ఓటర్ జాబితాలో నమోదు అయి నివసిస్తున్న చిరునామా ప్రకారం ఒకే కుటుంబంలోని సభ్యుల ఓట్లు అన్ని ఒకే వార్డులో వచ్చే విధంగా, ఓటర్ జాబితాలో వార్డుల విభజన, మ్యాపింగ్ లాంటివి వార్డ్ స్థాయి అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సజావుగా రూపొందిస్తే ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అస్కారం ఉంటుందని అన్నారు.అదనపు కలెక్టర్ కె సీతారామరావు మాట్లాడుతూ 1 అక్టోబర్ 2025 నాటి ఓటర్ జాబితాను ఆధారంగా చేసుకొని ముసాయిదా ఓటర్ జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించటం జరిగిందని వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి సక్రమంగా ఓటర్ జాబితా తయారు చేయాలని ఆదేశించారు. ఏ.ఎస్.డి (అబ్సెంట్, షిఫ్టింగ్, డెత్)జాబితాను తర్వాత అందజేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, బి జే పి ప్రతినిధి చల్లమల నరసింహ,హబీద్,బి ఆర్ ఎస్ ప్రతినిధిలవ కుశ, సత్యనారాయణ, సి పి ఎం ప్రతినిది గోపి సూర్యాపేట మున్సిపాల్టీ జాబితా పై అలాగే సైదా నాయక్ హుజూర్నగర్ మున్సిపాలిటీ ముసాయిదా ఓటర్ జాబితా పై పలు అభ్యంతరాలను కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి పరిష్కరించాలని కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశానికి బి జే పి నుండి హబీద్, సి హెచ్ నరసింహ,కాంగ్రెస్ నుండి చకిలం రాజేశ్వరావు, సి పి ఐ నుండి బి వెంకటేశ్వర్లు,బి ఎస్ పి నుండి రాంబాబు,బి ఆర్ ఎస్ నుండి సవరాల సత్యనారాయణ, సి పి ఎం నుండి కోట గోపి, వై ఎస్ ఆర్ సి పి నుండి హుజూర్నగర్ నుండి గెల్లి రవి, సైదా నాయక్ మున్సిపల్ కమిషనర్లు హనుమంత రెడ్డి, రెడ్డి అశోక్ రెడ్డి,మున్వర్ ఆలీ, సి సెక్షన్ సూపర్డెంట్ సంతోష్ కుమార్, డి టి వేణు,మున్సిపల్ సిబ్బంది తదితరులు హాజరైనారు.


# శ్రీవాణి టికెట్ల జారీపై టీటీడీ కీలక నిర్ణయం జనవరి 9 నుంచి కొత్త విధానం

**పల్లె వెలుగు**




9రోజూవారీ కరెంట్ బుకింగ్ కింద ఆన్‌లైన్‌లో టికెట్ల కేటాయింపుఅడ్వాన్స్ బుకింగ్, ఎయిర్‌పోర్ట్ కౌంటర్ విధానం యథాతథంనెల రోజుల పాటు ప్రయోగాత్మకంగా కొత్త విధానం అమలుతిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక సమాచారం అందించింది. శ్రీవాణి దర్శన టికెట్ల జారీ విధానంలో ముఖ్యమైన మార్పులు చేస్తున్నట్లు ప్రకటించింది. భక్తుల సౌలభ్యం, క్యూలైన్ల నివారణ లక్ష్యంగా ఇప్పటివరకు తిరుమలలో ఆఫ్‌లైన్‌లో జారీ చేస్తున్న శ్రీవాణి టికెట్లను జనవరి 9వ తేదీ నుంచి నిలిపివేస్తున్నట్లు తెలిపింది. వీటికి బదులుగా ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించింది.ఈ కొత్త విధానం కింద, తిరుమలలో ఆఫ్‌లైన్‌లో ఇచ్చే 800 శ్రీవాణి టికెట్లను ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ పద్ధతిలో మధ్యాహ్నం 2 గంటల వరకు భక్తులు టికెట్లు బుక్ చేసుకోవచ్చు. టికెట్లు పొందిన వారు అదే రోజు సాయంత్రం 4 గంటలకు దర్శనం కోసం తిరుమలలో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. టికెట్ల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఆధార్, మొబైల్ నంబర్ ధృవీకరణ తప్పనిసరి చేశారు. ఒక కుటుంబం నుంచి గరిష్ఠంగా నలుగురికి (1o3) మాత్రమే బుకింగ్ అవకాశం కల్పించారు.

# వరల్డ్ కప్ గెలిచిన భారత అంధ మహిళల జట్టుకు నీతా అంబానీ భారీ నజరానా




**జనవరి 07 పల్లె వెలుగు**
అంధ మహిళా క్రికెట్ జట్టుకు రిలయన్స్ ఫౌండేషన్ రూ.5 కోట్ల నజరానాటీ20 ప్రపంచకప్ గెలిచినందుకు ఈ ప్రత్యేక సత్కారంముంబైలో 'యునైటెడ్ ఇన్ ట్రయంఫ్' పేరుతో జరిగిన వేడుకఒకే వేదికపై మూడు ప్రపంచకప్ విజేత జట్ల కెప్టెన్లకు గౌరవంరిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీ చారిత్రక విజయం సాధించిన భారత అంధ మహిళల క్రికెట్ జట్టుకు భారీ నజరానా ప్రకటించారు. తొలిసారి జరిగిన అంధుల టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకున్న జట్టుకు ఫౌండేషన్ తరఫున రూ.5 కోట్ల ప్రోత్సాహకాన్ని అందజేశారు. వారి అద్భుతమైన స్ఫూర్తిని, పట్టుదలను కొనియాడారు.ముంబైలో 'యునైటెడ్ ఇన్ ట్రయంఫ్' పేరుతో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో నీతా అంబానీ స్వయంగా జట్టుకు రూ.5 కోట్ల చెక్కును అందించారు. ఈ వేదికపై మూడు ప్రపంచకప్ విజేత జట్లను ఒకేచోట సత్కరించడం విశేషం. అంధ మహిళల జట్టు కెప్టెన్ దీపికతో పాటు, టీ20 ప్రపంచకప్ 2024 గెలిచిన పురుషుల జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ, వన్డే ప్రపంచకప్ 2025 విజేతగా నిలిచిన మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నీతా అంబానీ మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. "నూతన సంవత్సరాన్ని ఒక ప్రత్యేకమైన సందర్భంతో ప్రారంభిస్తున్నాం. మూడు భారత క్రికెట్ జట్లు ఒకే గూటి కిందకు రావడం చాలా ఆనందంగా ఉంది. ప్రతి భారతీయుడి తరపున వారికి ధన్యవాదాలు తెలుపుతూ, వారి విజయాలను వేడుకగా జరుపుకుంటున్నాం" అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమానికి రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, బాలీవుడ్ దిగ్గజం అమితాబ్ బచ్చన్, క్రికెట్ ఐకాన్ సచిన్ టెండూల్కర్, ఐసీసీ ఛైర్మన్ జై షాతో పాటు పలువురు సినీ, క్రీడా ప్రముఖులు హాజరయ్యారు. తమకు అండగా నిలిచినందుకు నీతా అంబానీకి అంధ మహిళా క్రికెటర్లు కృతజ్ఞతలు తెలిపారు.

# టిక్కెట్ ధరల పెంపు కోసం హైకోర్టుకు 'రాజాసాబ్', 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రాల నిర్మాతలు




**జనవరి 07 పల్లె వెలుగు**
సంక్రాంతి పండుగ సందర్భంగా విడుదల కానున్న ప్రభాస్, చిరంజీవి సినిమాలుటిక్కెట్ ధరల పెంపుతో పాటు అదనపు షోలకు అనుమతి కోసం కోర్టులో పిటిషన్‌బుధవారం విచారణ చేపట్టనున్న హైకోర్టు డివిజన్ బెంచ్‌తెలుగు రాష్ట్రాల్లో టిక్కెట్ ధరల పెంపు, అదనపు షోలకు అనుమతి కోరుతూ 'రాజాసాబ్', 'మన శంకరవరప్రసాద్' చిత్ర నిర్మాతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రభాస్ నటించిన 'రాజాసాబ్', చిరంజీవి నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రాలు విడుదల కానున్నాయి. భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రాల టిక్కెట్ ధరలు పెంచుకోవడానికి అవకాశం కల్పించాలని నిర్మాతలు ఇదివరకే తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను కోరారు.టిక్కెట్ ధరలు పెంచకుండా, అదనపు షోలు కల్పించకుండా గతంలో సింగిల్ బెంచ్ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో రెండు చిత్రాల నిర్మాతలు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. సింగిల్ బెంచ్ జడ్జి ఉత్తర్వులను సస్పెండ్ చేయాలని కోరారు. టిక్కెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల కోసం హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఆ విజ్ఞప్తిని పరిశీలించేలా హోంశాఖ కార్యదర్శికి సూచించాలని విజ్ఞప్తి చేశారు.అత్యవసర పిటిషన్ కింద విచారణకు స్వీకరించాలని నిర్మాతల తరఫు న్యాయవాదులు కోరగా, కోర్టు అందుకు నిరాకరించింది. ఈ పిటిషన్‌లపై హైకోర్టు బుధవారం విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది.కాగా, 'రాజాసాబ్' సినిమా జనవరి 9నఅదనపు షోలు కల్పించకుండా గతంలో సింగిల్ బెంచ్ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో రెండు చిత్రాల నిర్మాతలు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒకరోజు ముందుగా (జనవరి 8) రాత్రి స్పెషల్ ప్రీమియర్లను ఏర్పాటు చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో ఉదయం 4 గంటల షోకు అనుమతి ఇవ్వాలని కోరింది.

# ఈనెల 9 నుండి11వరకు జిల్లా వ్యాప్తంగా జరిగే జీపు జాతాను జయప్రదం చేయండి.

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు**

జనవరి 07

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకిస్తూ ఈనెల 9 నుండి11 వరకు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా జరిగే జీపు జాతాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 12 సంవత్సరాలుగా అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మికుల, రైతుల, వ్యవసాయ కార్మికుల హక్కులను కాలరాస్తూ వారి మనుగడకే ప్రమాదం కలిగించే చర్యలకు పాల్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ దేశంలో అనేక సంవత్సరాలుగా పోరాడి కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలకు రద్దు చేస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందన్నారు. రైతాంగానికి గిట్టుబాటు ధరలు, స్వామినాథన్ సిఫారసులు అమలు చేయకుండా విద్యుత్ సవరణ బిల్లు తీసుకువచ్చి రైతాంగం మెడకు ఉరిపెట్టే విధంగా చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈ దేశంలో అనేక సంవత్సరాలుగా వ్యవసాయ కార్మికులు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని విబి జి రామ్ జి పేరు మార్చి పోరాడి సాధించిన చట్టాన్ని పథకంలో మార్చిందన్నారు. ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గిస్తూ 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్పడంలో అర్థం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతాంగం, వ్యవసాయ కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.




జనవరి 9 నుండి11 వరకు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో జీబుజాత నిర్వహిస్తున్నామని ఈ జాతాను కార్మిక వర్గం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొలిశెట్టి యాదగిరిరావు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం రాంబాబు, రైతు సంఘం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దుగ్గి బ్రహ్మం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు జంపాల స్వరాజ్యం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

**జనగామలో అభినందన సభలో ఘాటు వ్యాఖ్యలు**

పల్లె వెలుగు జనవరి 7

సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకత్వంపై నిప్పులురైతులు, మహిళలు, నిరుద్యోగుల అంశాలపై ప్రశ్నల వర్షంజనగామ, జనగామ పట్టణంలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల అభినందన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రికి పాలనపై అవగాహన లేదని, నీళ్ల అంశాలపై కూడా స్పష్టత లేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. గోదావరి, భాక్రా నంగల్ వంటి ప్రాజెక్టులపై అసత్య వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు పూర్తయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కనిపించడం లేదని, రైతులు యూరియా కోసం చలిలో లైన్లలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఎనకటి రోజులు తెస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై అడ్డగోలుగా మాట్లాడటం తగదని అన్నారు. ఇంటింటికీ నీళ్లు, ఆసరా పెన్షన్లు, రైతుబంధు, రైతుబీమా, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్‌కేనని పేర్కొన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయలేదని కేటీఆర్ విమర్శించారు. ఎకరానికి రైతుబంధు, కౌలుదారులకు సాయం, పంట బోనస్, ప్రభుత్వ ఉద్యోగాల హామీలతో ప్రజలను మభ్యపెట్టారని ఆరోపించారు. ఈ హామీలకు కారణంగా రాహుల్ గాంధీ ని కేటీఆర్



విమర్శించారు. మహిళలకు ఆర్థిక భద్రత, బతుకమ్మ చీర, బంగారం వంటి హామీలు అమలు చేయలేదని, ప్రజల మధ్య సీఎం ప్రవర్తన కూడా వివాదాస్పదంగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు.

# వాహన కాలుష్యంపై కఠిన చర్యలు ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్ల విస్తరణ

పల్లె వెలుగు జనవరి 7

15 ఏళ్లు దాటిన వాహనాలకు స్క్రాప్ విధానంగ్రీన్ టాక్స్‌పై కేంద్రం దృష్టికి అంశంహైదరాబాద్, రాష్ట్రంలో వాహన కాలుష్య నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోందని శాసనసభలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. రాష్ట్రంలో ప్రస్తుతం కోటి 80 లక్షల వాహనాలు ఉండగా, 550 పొల్యూషన్ టెస్టింగ్ స్టేషన్లు పనిచేస్తున్నాయని తెలిపారు. కాలుష్య నియంత్రణను మరింత పకడ్బందీగా అమలు చేయాలనే లక్ష్యంతో మొదటి దశలో 15 ఆటోమేటిక్ వాహన పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. 15 సంవత్సరాలు పైబడిన వాహనాలను స్క్రాప్‌కు పంపిస్తున్నామని, ఆర్టీసీతో పాటు ప్రభుత్వ వాహనాలకూ ఇదే విధానం అమలు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రయాణికుల ప్రైవేట్ వాహనాలకు గ్రీన్ టాక్స్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వెసులుబాటు వల్ల కఠినంగా వ్యవహరించలేకపోతున్నామని, ఈ అంశాన్ని కేంద్ర మంత్రి గడ్కరీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రైవేట్ వాహనాలకు సంబంధించిన ఈ వెసులుబాటు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోనే ఉందని పేర్కొన్నారు. ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్లను కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతున్నామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఢిల్లీలో డ్రైవింగ్ లైసెన్సులు మాన్యువల్ జోక్యం లేకుండా అత్యంత కచ్చితత్వంతో జారీ అవుతున్న విధానాన్ని ఇక్కడ కూడా అమలు చేస్తామని చెప్పారు. ఎన్‌ఫోర్స్మెంట్ పెంచేందుకు చెక్‌పోస్టులను ఎత్తివేసి, సారథి, వాహన్ వంటి డిజిటల్ వ్యవస్థల్లో రాష్ట్రాన్ని అనుసంధానం చేస్తున్నట్లు వివరించారు. హైదరాబాద్‌లో వాటర్ ట్యాంక్ వాహనాల నుంచి వెలువడుతున్న పొగలు కాలుష్యానికి కారణమవుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. వాటర్ బోర్డుకు చెందిన వాహనాల ఫిట్నెస్‌పై నోటీసులు జారీ చేస్తామని చెప్పారు. స్కూల్ బస్సులు, ఐటీ, ఫార్మా కంపెనీల వాహనాలు కూడాప్రయాణికుల ప్రైవేట్ వాహనాలకు గ్రీన్ టాక్స్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వెసులుబాటు వల్ల కఠినంగా వ్యవహరించలేకపోతున్నామని, ఈ అంశాన్ని కేంద్ర మంత్రి గడ్కరీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రైవేట్ వాహనాలకు సంబంధించిన ఈ



వెసులుబాటు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోనే ఉందని పేర్కొన్నారు. ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్లను కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతున్నామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఢిల్లీలో డ్రైవింగ్ లైసెన్సులు మాన్యువల్ జోక్యం లేకుండా అత్యంత కచ్చితత్వంతో జారీ అవుతున్న విధానాన్ని ఇక్కడ కూడా అమలు చేస్తామని చెప్పారు. కాలుష్యానికి కారణమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్పీడ్ లిమిట్లు తగ్గించేందుకు కెమెరాల ఏర్పాటు కొనసాగుతోందని తెలిపారు.

# తెలంగాణతో నీటి వివాదాలపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు




జనవరి 07 పల్లె వెలుగు

సముద్రంలోకి పోతున్న నీటిని ఎవరైనా వాడుకోవచ్చన్న చంద్రబాబుకొందరు మాట్లాడుతున్న మాటలు తనకు అర్థం కావడం లేదని వ్యాఖ్యరెండు రాష్ట్రాల మధ్య విరోధాలు పెంచొద్దని హితవువైసీపీ అక్రమాలపై దర్యాప్తు చేస్తున్నామని వెల్లడిరాయలసీమ ఎత్తిపోతలపై ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపాటుఏపీ సీఎం చంద్రబాబు ఈరోజు పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడుతూ తెలంగాణతో నీటి వివాదాలపై సున్నితంగా, స్పష్టంగా స్పందించారు.గోదావరి నదిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, సముద్రంలోకి పోతున్న నీటిని ఎవరైనా వాడుకోవచ్చని చంద్రబాబు అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు అభ్యంతరం చెప్పడం సరికాదని, నీటి విషయంలో రాజకీయాలు చేయొద్దని తెలంగాణను కోరారు. “తెలుగు జాతి ఒక్కటే... ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. రెండు రాష్ట్రాల మధ్య విరోధాలు పెంచుకుని ఇతరులు ఆనందించే పరిస్థితి రావొద్దు“ అని హితవు పలికారు.కొందరు మాట్లాడుతున్న మాటలు వింటుంటే... ఆ రాజకీయాలేమిటో తనకే అర్థం కావడం లేదని చంద్రబాబు అన్నారు. గోదావరి నది పైభాగంలో దేవాదుల ఉందని... దేవాదుల నుంచి నీళ్లు వస్తే కింద ఉన్న పోలవరానికే వస్తాయని, కిందికి వచ్చే నీళ్లకు అభ్యంతరం చెబితే అర్థమేమీ ఉండదని అన్నారు. తాము ఎప్పుడూ దేవాదులకు వ్యతిరేకం కాదని, తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టు కడుతున్నప్పుడు కూడా అభ్యంతరం చెప్పలేదని గుర్తు చేశారు. నీళ్లు పొదుపు చేస్తే తెలంగాణకూ లాభమేనని, మిగులు నీటిని శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో నిల్వ చేసుకోవచ్చని సూచించారు.కృష్ణా నదిలో నీళ్లు తక్కువగా ఉండటంతో పైన ప్రాజెక్టులు కడితే నష్టమని, కానీ గోదావరి డెల్టాను కాపాడుకుని కృష్ణా–గోదావరి అనుసంధానం చేస్తే ఇబ్బంది ఉండదని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై కొందరు చేస్తున్న వ్యాఖ్యల్లో అర్థం లేదని, అబద్ధాలను వందసార్లు చెబితే నిజమవుతుందని అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

# ఫ్రాన్స్ అధ్యక్షుడు తనను ప్రాధేయ పడ్డారంటూ ట్రంప్ హేళన




జనవరి 07 పల్లె వెలుగు

డొనాల్డ్ ట్రంప్“ అంటూ తనను బతిమాలాడాడన్న ట్రంప్‌రిపబ్లికన్ చట్టసభ సభ్యుల సమావేశంలో ట్రంప్ వ్యాఖ్యలుఔషధ ధరల పెంపు విషయంలో ప్రాధేయపడినట్లు వెల్లడిఒకానొక సందర్భంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మేక్రాన్ తనను ప్రాధేయపడ్డారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఔషధ ధరల పెంపు గురించి ప్రస్తావిస్తూ మేక్రాన్‌ను ఆయన హేళన చేశారు. “ప్లీజ్, డొనాల్డ్ ట్రంప్“ అంటూ మేక్రాన్ తనను బతిమాలారని రిపబ్లికన్ చట్టసభ సభ్యుల సమావేశంలో ట్రంప్ వ్యాఖ్యానించారు. గతంలో ఇరువురి మధ్య జరిగిన సమావేశాన్ని ఆయన ప్రస్తావించారు.ఫ్రాన్స్ ఔషధ ధరలను మూడింతలు పెంచాలని తాను మేక్రాన్‌ను కోరినట్టు, అయితే ఆయన తొలుత అందుకు అంగీకరించలేదని ట్రంప్ తెలిపారు. దాంతో ఫ్రాన్స్ నుంచి దిగుమతి అవుతోన్న వస్తువులపై 25 శాతం టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించినట్లు ఆయన వెల్లడించారు. దీంతో మేక్రాన్ తన డిమాండ్లకు అంగీకరించవలసి వచ్చిందని ట్రంప్ పేర్కొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1



## ‘ది రాజాసాబ్‘ టికెట్ ధర భారీగా పెంపు.. ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్




రేపు సాయంత్రం 6 గంటలకు ‘ది రాజాసాబ్‘ ప్రీమియర్లుప్రీమియర్ షో టికెట్ ధర రూ. 1000సింగిల్ స్క్రీన్లలో రూ. 150, మల్టీప్లెక్సుల్లో రూ. 200 వరకు పెంచుకునే అవకాశంపాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తాజా చిత్రం ‘ది రాజాసాబ్‘ సినిమా ప్రీమియర్లు రేపు సాయంత్రం పడనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రీమియర్ షోలకు, టికెట్ ధరల పెంపుకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రేపు సాయంత్రం 6 గంటలకు ప్రీమియర్ షోలు పడతాయి.ప్రీమియర్ షోలకు టికెట్ ధర రూ. 1000గా ఫిక్స్ చేశారు. రేపు సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు స్పెషల్ షోలకు అనుమతి ఇచ్చారు. జనవరి 9 నుంచి మొదటి 10 రోజులు టికెట్ రేట్లు పెంచుకోవచ్చు. సింగిల్ స్క్రీన్లలో టికెట్ ధరపై రూ.150, మల్టీప్లెక్సుల్లో టికెట్ పై రూ.200 వరకూ పెంచుకునేలా ప్రభుత్వం అనుమతిచ్చింది. దీంతో సింగిల్ స్క్రీన్లలో టికెట్ ధర రూ.350 – రూ.400, మల్టీప్లెక్సుల్లో టికెట్ ధర రూ.450 –550 వరకూ ఉండనున్నాయి. రోజుకు 5 షోలు వేసుకోవడానికి కూడా పర్మిషన్ ఇచ్చారు.మారుతి డైరెక్షన్‌లో వస్తున్న ఈ హారర్ ఫాంటసీ కామెడీలో ప్రభాస్‌కు జోడీగా మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిధి కుమార్ నటిస్తున్నారు. సంజయ్ దత్ కీలక రోల్‌లో కనిపిస్తారు. తమన్ మ్యూజిక్ అందించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో టీజీ విశ్వప్రసాద్ దాదాపు రూ. 300 కోట్ల బడ్జెట్ తో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

## హీరోయిన్ కోసం ఓ డైరెక్టర్ సొంత భార్యను కోమాలోకి వెళ్లేలా కొట్టాడు: పూనమ్ కౌర్




ప్రముఖ డైరెక్టర్ భార్యను చిత్రహింసలు పెట్టాడన్న పూనమ్వారం రోజులు ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందిందని వెల్లడిఎవరికీ చెప్పకుండా మౌనంగా ఉండిపోయిందని ఆవేదనటాలీవుడ్ నటి పూనమ్ కౌర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పూనమ్ మాట్లాడుతూ, టాలీవుడ్‌లోని ఓ ప్రముఖ డైరెక్టర్ ఓ హీరోయిన్ కోసం తన భార్యను తీవ్రంగా చిత్రహింసలకు గురి చేశాడని ఆరోపించింది. అతడు తన భార్యను దారుణంగా కొట్టడంతో ఆమె కోమాలోకి వెళ్లిపోయిందని, ఆసుపత్రిలో వారం రోజుల పాటు చికిత్స పొందాల్సి వచ్చిందని చెప్పింది. ఇలాంటి దారుణం జరిగినా ఆ భార్య ఎవరికీ చెప్పకుండా మౌనంగా ఉండిపోయిందని, అన్యాయం జరిగినా బయటకు రాలేదని పూనమ్ విచారం వ్యక్తం చేసింది. అంతేకాకుండా, ఆ హీరోయిన్ సినిమా ఈవెంట్లకు కూడా హాజరవుతూ ఉండేదని, ఈ విషయం తెలిసినప్పుడు తాను చాలా షాక్ అయ్యానని, మనుషులు ఇలా కూడా ఉంటారా? అనిపించిందని చెప్పింది.అయితే, పూనమ్ ఆ డైరెక్టర్ పేరును మాత్రం బహిరంగంగా చెప్పలేదు. హీరోయిన్ ఎవరన్నది కూడా రివీల్ చేయలేదు. దీంతో సోషల్ మీడియాలో ఈ వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. నెటిజన్లు ఆ డైరెక్టర్ ఎవరు? ఆ హీరోయిన్ ఎవరు? అని పలు ఊహాగానాలు చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ అంశం మరోసారి హాట్ టాపిక్ అయింది. కొందరు పూనమ్‌ను సపోర్ట్ చేస్తూ, ఇండస్ట్రీలోని ఇలాంటి దారుణాలు బయటపడాలని అంటున్నారు. మరికొందరు మాత్రం పేరు చెప్పకుండా ఇలా మాట్లాడటం వల్ల గందరగోళం పెరుగుతుందని వాదిస్తున్నారు. మొత్తంగా ఈ వ్యాఖ్యలు టాలీవుడ్‌లో కొత్త చర్చకు తెరలేపాయి.

## మెగాస్టార్ చిరంజీవికి శస్త్రచికిత్స క్లారిటీ ఇచ్చిన నిర్మాతలు




చిరంజీవికి సర్జరీ జరిగిందన్న వార్తలను ఖండించిన నిర్మాతలుసోషల్ మీడియా రూమర్లతో ఆందోళన చెందిన అభిమానులుప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు హాజరవుతారని తెలిపిన సాహు గారపాటిగతంలో కంటే మరింత ఫిట్‌గా ఉన్నారని వెల్లడిమెగాస్టార్ చిరంజీవికి ఇటీవల చిన్న శస్త్రచికిత్స జరిగిందంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై ‘మన శంకర వరప్రసాద్ గారు‘ చిత్ర నిర్మాతలు స్పందించారు. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, అవన్నీ అవాస్తవాలని స్పష్టం చేశారు. దీంతో చిరంజీవి ఆరోగ్యంపై ఆందోళన చెందుతున్న అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ‘మన శంకర వరప్రసాద్‌గారు‘ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. అయితే, చిరంజీవి మోకాలి నొప్పితో బాధపడుతున్నారని, అందుకే ఆయనకు సర్జరీ జరిగిందని కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెల మీడియా సమావేశంలో ఈ వదంతులను కొట్టిపారేశారు.నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ.. “చిరంజీవికి సర్జరీ జరిగిందన్న వార్తలు పూర్తిగా అబద్ధం. ఆయన ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులతో బిజీగా ఉన్నారు. బుధవారం జరిగే ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు వెంకటేశ్‌తో కలిసి హాజరవుతారు. ప్రమోషన్లు, ఇంటర్వ్యూలలో కూడా పాల్గొంటారు“ అని తెలిపారు. చిరంజీవి ఫిట్‌నెస్ గురించి చెబుతూ, “ఆయన గతంలో కంటే ఇప్పుడు మరింత ఫిట్‌గా ఉన్నారు. అందుకే తెరపై స్పెషల్ లుక్‌లో కనిపిస్తారు. అవుట్‌డోర్ షూటింగ్‌లో కూడా రెండు పూటలా జిమ్ చేసేవారు“ అని వివరించారు.షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై నిర్మిస్తున్న ఈ చిత్రంలో నయనతార హీరోయిన్‌గా నటిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు.

## నాకు ఇప్పుడు అర్థమైంది: మీనాక్షి చౌదరి




వరుస హిట్లతో ఉన్న మీనాక్షి తాను చాలా లక్కీ అంటూ వెల్లడి ఈ సంక్రాంతికి వస్తున్న ‘అనగనగా ఒక రాజు‘హిట్ కొట్టడం పక్కా అంటూ వ్యాఖ్య హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వడం హిట్ కొట్టడం యూత్ హృదయాలను గెలుచుకోవడం అంత ఆషా మాషీ విషయమేం కాదు. హీరోయిన్స్ గ్లామర్ పరంగా ఆడియన్స్ దృష్టిని ఒక రేంజ్ లో ఆకర్షించాలి. ఆ తరువాత పాత్ర పరంగా తమ అభినయంతో ఆకట్టుకోవాలి. ఆ సినిమా విజయాన్ని సాధించాలి. అప్పుడే కెరియర్ పరంగా ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంటుంది. అలా అన్ని వైపుల నుంచి మంచి మార్కులు కొట్టేసిన కథానాయికగా మీనాక్షి చౌదరి కనిపిస్తుంది. మీనాక్షి చౌదరి తాజా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రావడానికి ‘అనగనగా ఒక రాజు‘ సిద్ధమైంది. సంక్రాంతి కానుకగా జనవరి 14వ తేదీన థియేటర్లలో దిగిపోనుంది. నవీన్ పోలిశెట్టి జోడీగా ఆమె నటించిన సినిమా ఇది. గత ఏడాది ‘సంక్రాంతికి వస్తున్నాం‘ సినిమాతో హిట్ అందుకున్న ఎంత క్రేజ్ ఉంటుందనేది కూడా నేను గమనించాను. ‘అనగనగా ఒక రాజు‘ హిట్ అవుతుందనే నమ్మకం బలంగా ఉంది“ అని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## ఖాన్‌లకు, కపూర్‌లకు సాధ్యంకాని రికార్డును సాధించిన ‘ధురంధర్‘




బాక్సాఫీసును షేక్ చేస్తున్న రణ్‌వీర్ సింగ్ ‘ధురంధర్‘రూ. 1,200 కోట్లు దాటిన కలెక్షన్లుమార్చిలో విడుదల కానున్న ‘ధురంధర్ 2‘రణ్‌వీర్ సింగ్ హీరోగా నటించిన ‘ధురంధర్’ సినిమా బాక్సాఫీస్ వద్ద దుమ్ము రేపుతోంది. డిసెంబర్ 2025లో రిలీజ్ అయిన ఈ చిత్రం ఇప్పటికే ఐదో వారంలోకి అడుగుపెట్టింది. అయినా వసూళ్ల జోరు తగ్గడం లేదు.భారత్‌లో నెట్ కలెక్షన్స్ రూ. 831.40 కోట్లకు చేరాయి. హిందీ సినిమాల చరిత్రలోనే అత్యధికంగా... ఖాన్‌లకు, కపూర్‌లకు సాధ్యం కాని రికార్డును ‘ధురంధర్‘ సాధించింది. ప్రపంచ వ్యాప్తంగా రూ. 1,222 కోట్లు దాటేసింది. ఆదిత్య ధర్ డైరెక్షన్‌లో వచ్చిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్, 30 రోజులు పూర్తయినా థియేటర్లలో హౌస్‌ఫుల్ బోర్డులు వేస్తోంది.సౌదీ, యూఏఈ వంటి మిడిల్ ఈస్ట్ దేశాల్లో బ్యాన్ అయినా ఈ రేంజ్ వసూళ్లు రావడం ఆశ్చర్యం. అమెరికా, కెనడాలో ‘జవాన్‘, ‘కల్కి‘ వంటి సినిమాలను దాటేసింది. ‘బాహుబలి 2‘ రికార్డుకు చేరువలో ఉంది. మరోవైపు, ‘ధురంధర్ 2‘ మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## చిరంజీవి, ప్రభాస్ నిర్మాతలు, అభిమానులకు హై టెన్షన్ తెలంగాణ హైకోర్టులో విచారణ ప్రారంభం




సంక్రాతికి వస్తున్న చిరు, ప్రభాస్ ల భారీ చిత్రాలుటికెట్ ధరల పెంపు, ప్రీమియర్ షోల కోసం హైకోర్టును ఆశ్రయించిన నిర్మాతలురెండు పిటిషన్లను విచారిస్తున్న ధర్మాసనంరెండు భారీ సినిమాలు ఈ సంక్రాంతికి ప్రేక్షకులను అలరించనున్నాయి. మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్లో తెరకెక్కిన ‘మన శంకరవరప్రసార్ గారు‘... ప్రభాస్, డైరెక్టర్ మారుతి కాంబినేషన్లో నిర్మితమైన ‘ది రాజాసాబ్‘ చిత్రాలు సంక్రాంతికి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో టికెట్ల రేట్ల పెంపుదల, ప్రీమియర్ షోల కోసం ఈ రెండు చిత్ర బృందాలు తెలంగాణ ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నాయి. ఇదే సమయంలో టికెట్ రేట్ల పెంపు, ప్రీమియర్ షోల కోసం తెలంగాణ హైకోర్టును చిత్ర బృందాలు ఆశ్రయించాయి. ఈ రెండు వేర్వేరు పిటిషన్లపై హైకోర్టులో కాసేపటి క్రితం విచారణ ప్రారంభమయింది. గతంలో ‘అఖండ 2‘ సినిమా సమయంలో ధరల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతించవద్దని రాష్ట్ర హోంశాఖను హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశించింది. అయితే సింగిల్ బెంచ్ ఉత్తర్వులను చిత్ర యూనిట్ డివిజన్ బెంచ్ లో సవాల్ చేసింది. ఈ క్రమంలో సింగిల్ బెంచ్ ఉత్తర్వులపై డివిజన్ బెంచ్ స్టే విధించడంతో ‘అఖండ 2‘ గట్టెక్కింది. ఈ క్రమంలోనే మెగాస్టార్, ప్రభాస్ చిత్ర నిర్మాతలు కూడా హైకోర్టును ఆశ్రయించారు. నిర్మాతల తరపు న్యాయవాదులు వారి వాదనలను వినిపిస్తున్నారు హైకోర్టు ఎలాంటి తీర్పును వెలువరిస్తుందనే టెన్షన్ ప్రస్తుతం అందరిలో నెలకొంది.

## 11 ఏళ్లకే తొలి ముద్దు నాటి జ్ఞాపకాలు చెప్పిన హాలీవుడ్ స్టార్




11 ఏళ్ల వయసులో చర్చిలో తొలి ముద్దు అనుభవాన్ని పంచుకున్న జార్జ్ క్లూనీస్నేహితుల నుంచి దాక్కొని ఆ పని చేశామన్న హాలీవుడ్ స్టార్కెరీర్ ప్రారంభంలో ఒక నిర్మాతతో గొడవపడి ఇండస్ట్రీకి దూరం కావాల్సి వచ్చిందని వెల్లడిగతంలో తాను సాయం చేసిన వ్యక్తి వల్లే మళ్లీ అవకాశం వచ్చిందన్న క్లూనీప్రముఖ హాలీవుడ్ నటుడు జార్జ్ క్లూనీ తన జీవితంలోని కొన్ని పాత జ్ఞాపకాలను, ముఖ్యంగా తన మొదటి ముద్దు అనుభవాన్ని అభిమానులతో పంచుకున్నారు. ఇటీవల ఓ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తన 11 ఏళ్ల వయసులో సొంత ఊరిలోని చర్చి వెనుక తొలిసారిగా ఓ అమ్మాయిని ముద్దు పెట్టుకున్నట్లు గుర్తుచేసుకున్నారు.ఆ సంఘటన గురించి క్లూనీ వివరిస్తూ, “నా సొంత ఊరైన కెంటకీలోని అగస్టా చర్చి వెనుక నా మొదటి ముద్దు జరిగింది. అప్పుడు నా వయసు 11 ఏళ్లు. బయట ఉన్న మా స్నేహితులంతా ‘ఆమెను ముద్దు పెట్టుకో‘ అంటూ అరుస్తుంటే, వాళ్లకు కనపడకుండా మేమిద్దరం దాక్కున్నాం. అయితే, ఆ బంధం ఎక్కువ కాలం నిలవలేదు. 11 ఏళ్ల వయసులో బంధాలు త్వరగానే ముగిసిపోతాయి కదా“ అని నవ్వుతూ చెప్పారు.ఇదే ఇంటర్వ్యూలో తన కెరీర్ ప్రారంభంలో ఎదుర్కొన్న ఓ కఠిన పరిస్థితిని కూడా ఆయన పంచుకున్నారు. ఓ టీవీ షోలో నటిస్తున్నప్పుడు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌తో వాగ్వాదం జరిగిందని, ఆ తర్వాత తన కెరీర్ ముగిసిపోయిందనే భయపడ్డానని తెలిపారు. “ఒక నిర్మాత నాతో అమర్యాదగా మాట్లాడితే నేను ఎదురుతిరిగాను. ఆ గొడవతో నేను ఆ ప్రాజెక్ట్ నుంచి బయటకు వచ్చేశాను. నన్ను తొలగించారో? లేక నేనే మానేశానో? ఇప్పటికీ స్పష్టత లేదు. అయితే, కొన్ని సంవత్సరాల క్రితం నేను సహాయం చేసిన ఒక వ్యక్తి, ఈ విషయం తెలిసి నాకు ఒక పైలట్ ప్రాజెక్టులో ఆడిషన్ అవకాశం ఇచ్చాడు. దానివల్లే నా కెరీర్ నిలబడింది“ అని క్లూనీ వివరించారు.

## పవన్ కల్యాణ్ నుంచి ఊహించని సర్‌ప్రైజ్ మార్షల్ ఆర్ట్స్ డియోతో ఫ్యాన్స్‌లో ఉత్కంఠ!




పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ నుంచి స్పెషల్ వీడియో విడుదలజపనీస్ మార్షల్ ఆర్ట్స్ థీమ్‌తో అభిమానుల్లో భారీ క్యూరియాసిటీఇది కొత్త సినిమానా? లేక బ్యానర్ రీలాంచా? అన్న దానిపై చర్చడిప్యూటీ సీఎంగా ఉంటూనే సినిమాలపై పవన్ ప్రత్యేక శ్రద్ధఈ ప్రాజెక్ట్‌పై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశంపవర్ స్టార్ పవన్ కల్యాణ్ తన అభిమానులను మరోసారి సర్‌ప్రైజ్ చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా తన ‘పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్‘ బ్యానర్ నుంచి ఓ స్పెషల్ వీడియోను విడుదల చేశారు. జపనీస్ మార్షల్ ఆర్ట్స్ థీమ్‌తో ఉన్న ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. ఈ వీడియోలో ఎర్రటి సూర్యుడు, జపనీస్ అక్షరాలు, పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ఆకట్టుకుంటున్నాయి. వీడియో చివర్లో ‘రాక్ష‘ అనే అక్షరాలున్న టీ-షర్ట్ ధరించి, చేతిలో కటానా కత్తి పట్టుకున్న వ్యక్తి కనిపించడంతో అది పవన్ కల్యాణేనని అందరూ భావించారు. ఆ తర్వాత పవన్ గాలిలోకి ఎగిరి కిక్ ఇస్తున్న షాట్ చూపించడంతో ఫ్యాన్స్ ఉత్సాహం రెట్టింపైంది. దీంతో పవన్ ఒక భారీ మార్షల్ ఆర్ట్స్ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుడుతున్నారా? లేక కేవలం తన బ్యానర్‌ను రీ-లాంచ్ చేసేందుకే ఈ ప్రచార చిత్రమా? అనే చర్చ మొదలైంది.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
గురువారం 08-01-2026

# పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి



పల్లె వెలుగు జనవరి 6

పంచాయతీరాజ్ వ్యవస్థ నిజమైన ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు ప్రతీక.పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు. గ్రామ స్వరాజ్యం నెలకొనాలంటే స్థానిక ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి. పంచాయతీరాజ్ వ్యవస్థ నిజమైన ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు ప్రతీక. అయితే పంచాయతీరాజ్ వ్యవస్థలోని వివిధ స్థాయిలకు సమాంతరంగా మరికొన్ని సంస్థలు కొనసాగడం వల్ల ఆ వ్యవస్థకు సంబంధించిన ప్రధాన లక్ష్యాలు నెరవేరడం లేదు. ఈ సమాంతర సంస్థలు అధికారం, నిధులు, ఆధిపత్యం వంటి అంశాల్లో ఘర్షణలు సృష్టించి స్థానిక అభివృద్ధికి విఘాతం కలిగిస్తున్నాయి.మన దేశంలో 73వ రాజ్యాంగ సవరణకు ముందు కూడా కొన్ని సమాంతర సంస్థలు ఉండేవి. ఉదాహరణకు ఉమ్మడి అటవీ యాజమాన్య సంస్థ, నీటి వినియోగదారుల సమూహం వంటివి. 73వ సవరణ అనంతరం అనేక రాష్ట్రాల్లో విభిన్న రకాల సమాంతర సంస్థలు ఏర్పడ్డాయి. దీంతో జిల్లా పరిషత్ అధికారాలు పరిమితం అయ్యాయి. కేంద్రం లేదా అంతర్జాతీయ సంస్థల నుంచి వచ్చే నిధులను నేరుగా ఏజెన్సీలకు పంపడం, ప్రజా ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల స్థానిక సమస్యలకు తగిన పరిష్కారం కష్టమవుతోంది. గతంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రెండూ ఒకే మంత్రిత్వశాఖ పరిధిలో ఉండేవి. తర్వాత గ్రామీణాభివృద్ధి విభాగాన్ని వేరు చేసి ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేశారు. ఫలితంగా పంచాయతీరాజ్ వ్యవస్థ రాజకీయ అలంకరణగా మారింది. కార్యక్రమాలు నిలిచిపోతున్నాయి. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రతి అయిదేళ్లకు ఎన్నికలు తప్పనిసరి. కానీ, రకరకాల కారణాలతో ఈ నిబంధన అమలుకావడం లేదు. పంచాయతీరాజ్ భావన గ్రామ స్వరాజ్యం సాధించి నిజమైన ప్రజాస్వామ్యం సాధించడానికి ఉద్దేశించినది. ప్రస్తుతమున్న లోపాలను సరిచేసి, ప్రభుత్వం కృషి చేయాలి.

# తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కీలక బాధ్యతలు

పల్లె వెలుగు జనవరి 6

ఏఐసీసీ పరిశీలకుడిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి నియామకంతమిళనాడుతో పాటు పుదుచ్చేరి ఏఐసీసీ పరిశీలకుడిగా మంత్రిఅసోం, కేరళ, తమిళనాడు, బెంగాల్, పుదుచ్చేరిలకు పరిశీలకుల నియామకంతమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించింది. ఈ సంవత్సరం తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రాల్లో ఎన్నికలకు ఏఐసీసీ పరిశీలకుడిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి నియమితులయ్యారు.నాలుగు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల పర్యవేక్షణకు ఏఐసీసీ సీనియర్ పరిశీలకులను నియమించింది. అసోం, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.అసోం ఎన్నికల పరిశీలకులుగా భూపేష్ భగేల్, డీకే శివకుమార్, బందు టిర్కి, కేరళకు సచిన్ పైలట్, కేజే జార్జ్, ఇమ్రాన్, కన్హయ్య కుమార్, తమిళనాడు, పుదుచ్చేరికి ముకుల్ వాస్నీ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖాజీ మహమ్మద్ నిజాముద్దీన్, పశ్చిమ బెంగాల్‌కు సుదీప్ రాయ్ బర్మన్, షకీల్ అహ్మద్ ఖాన్, ప్రకాశ్ జోషిలను నియమించినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.




# వైభవ్ సూర్యవంశీ విధ్వంసక శతకం.. కేవలం 63 బంతుల్లోనే సెంచరీ

-మూడో వన్డేలో చెలరేగిన భారత యువ కెప్టెన్ వైభవ్ సూర్యవంశీకేవలం 63 బంతుల్లోనే శతకంతో విధ్వంసంగత మ్యాచ్‌లోనూ 24 బంతుల్లో 68 పరుగులు చేసిన వైభవ్ఇప్పటికే 2-0తో సిరీస్ కైవసం చేసుకున్న భారత్క్లీన్‌స్వీప్ లక్ష్యంగా బరిలోకి దిగిన యంగ్ ఇండియాదక్షిణాఫ్రికాతో జరుగుతున్న యూత్ వన్డే సిరీస్‌లో భారత యువ కెప్టెన్ వైభవ్ సూర్యవంశీ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ఇప్పటికే 2-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత జట్టు, క్లీన్‌స్వీప్ లక్ష్యంగా ఆడుతున్న మూడో, చివరి వన్డేలోనూ దుమ్మురేపుతోంది. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ వైభవ్ కేవలం 63 బంతుల్లోనే విధ్వంసక శతకం బాదాడు.తన ఇన్నింగ్స్‌లో 6 ఫోర్లు, 8 సిక్సర్లు కొట్టిన వైభవ్.. దక్షిణాఫ్రికా బౌలర్లకు చుక్కలు చూపించాడు. మొత్తంగా 127 రన్స్ చేసి ఔటయ్యాడు. మరో ఓపెనర్ ఆరోన్ జార్జ్ కూడా రాణిస్తుండటంతో భారత్ వికెట్ నష్టపోకుండా పటిష్ఠ స్థితిలో ఉంది. గత మ్యాచ్‌లోనూ వైభవ్ ఇదే తరహాలో చెలరేగిన విషయం తెలిసిందే. వర్షం కారణంగా కుదించిన ఆ మ్యాచ్‌లో వైభవ్ కేవలం 24 బంతుల్లో 10 సిక్సర్లతో 68 పరుగులు చేసి ఒంటిచేత్తో జట్టును గెలిపించాడు. ఆ మ్యాచ్‌లో బౌలర్లు కూడా రాణించారు. లెఫ్ట్ ఆర్మ్ పేసర్ కిషన్ సింగ్ 4 వికెట్లు పడగొట్టగా, దక్షిణాఫ్రికా తరఫున జాసన్ రౌల్స్ (114) సెంచరీతో పోరాడాడు.ఈ సిరీస్‌లో కెప్టెన్‌గా, బ్యాటర్‌గా 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్నాడు. మూడో మ్యాచ్‌లోనూ సెంచరీతో చెలరేగి, 3-0తో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసే దిశగా జట్టును నడిపిస్తున్నాడు.





# ఏపీ లిక్కర్ స్కామ్ కేసు కోర్టుకు చేరిన ఎఫ్ఎస్ఎల్ కీలక నివేదిక

నిందితుల మొబైల్ ఫోన్ల నుంచి డిజిటల్ ఆధారాల సేకరణఫోరెన్సిక్ నివేదికను సిట్ అధికారులు తీసుకునే అవకాశంపెద్ద పేర్లు వెలుగులోకి వచ్చే అవకాశంఆంధ్రప్రదేశ్ రాజకీయాలను కుదిపేస్తున్న లిక్కర్ స్కామ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుల మొబైల్ ఫోన్ల నుంచి సేకరించిన డిజిటల్ ఆధారాలపై ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (ఫ్రీూూ) నివేదిక కోర్టుకు చేరింది. ఈ నివేదికను సిట్ అధికారులు తీసుకునే అవకాశం ఉంది. స్కామ్ బయటపడిన వెంటనే చాలా మంది నిందితులు తమ మొబైల్ ఫోన్లను ధ్వంసం చేశారని, రీసెట్ చేశారని ఆరోపణలు ఉన్నాయి. అయినా ఆధునిక ఫోరెన్సిక్ సాంకేతికతతో డిలీట్ అయిన డేటా, కాల్ రికార్డులు, చాట్స్, ఫైల్స్‌ను రికవరీ చేసినట్లు సమాచారం. ఈ రికవరీ డేటాలో ఏం ఉందో తెలిస్తే కేసు మరింత లోతుగా సాగే అవకాశం ఉంది.ఈ రిపోర్ట్ సిట్ చేతికి అందితే... ఆర్థిక లావాదేవీలు, రాజకీయ నాయకులతో సంబంధాలు, లంచాలకు సంబంధించిన ఆధారాలు వెలుగులోకి రావచ్చు. దీంతో ఇప్పటికే నిందితులుగా ఉన్నవారితో పాటు మరికొందరి పెద్ద పేర్లు కూడా వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నివేదికలో ఏం బయటపడుతుందోనని రాజకీయ నాయకులు, అధికారులు ఆందోళన చెందుతున్నారు.




# బిజినెస్

## సైన్స్ రంగంలో అమెరికాను దాటుతున్న చైనా



సాంకేతిక రంగాలకు సమకూర్చే నిధులకు ట్రంప్ ప్రభుత్వం పదేపదే కోత పెట్టి, ఆ రంగాల అభివృద్ధిని దెబ్బ తీస్తున్నది. గతంలో ఎన్నడూ ఇలా లేదు. 2025 జనవరి-మార్చి నెలల మధ్య కాలంలో మూడు ప్రభుత్వ సంస్థలకు వెయ్యికి పైగా గ్రాంట్లను ట్రంప్ ప్రభుత్వం రద్దు చేసింది. నేషనల్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌కు ఇచ్చే నిధుల్లో 31 శాతం, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌కి ఇచ్చే నిధులలో 21 శాతం, నేషనల్ సైన్స్ ఫౌండషన్ నిధుల్లో 9 శాతం కోత పెట్టింది. కోత విధించటంలో నాసాకు సైతం మినహాయింపు లేదు. జులై 4న అమెరికా అధ్యక్షుడి సంతకంతో చట్టంగా మారిన ఒన్ బ్యూటిఫుల్ బిల్ యాక్ట్, 900 కోట్ల డాలర్లుగా వున్న నేషనల్ సైన్స్ ఫౌండేషన్ ప్రస్తుత బడ్జెటును 56 శాతం తగ్గించాలని చెప్పింది. సిబ్బందిలో, ఫెలోషిప్‌లలో 73 శాతం కోత పెట్టాలంది. పర్యావరణ పరిరక్షణ సంస్థ అయిన ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ ఏజెన్సీ నిధులపై దారుణమైన కత్తిరింపులు చేసింది. నేచర్ పత్రిక ప్రకారం, దేశంలోని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న 4 వేల పరిశోధనలకిచ్చే గ్రాంట్లను అడ్డంగా రద్దు చేసిపారేసింది.2023లో నోబెల్ ప్రైజ్ సాధించిన ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్ కార్యక్రమం యాభై కోట్ల డాలర్ల కత్తిరింపులను ఎదుర్కొంటున్నది. దీనితో పాటు మరో 22 వ్యాక్సిన్ ప్రాజెక్టులకు కూడా ఇదే గతి దాపురించింది. యుఎస్ ఎయిడ్ మొత్తంగా మూతపడే ప్రమాదం ఉన్నది. ఇది పూర్తిగా మూతపడితే ఆఫ్రికాలోని హెచ్ఐవి, క్షయ, మలేరియా నిరోధక కార్యక్రమాలు పూర్తిగా రద్దవుతాయి. భౌగొళికంగా ఇతర దేశాలు, సంస్థలతో కలసి నిర్వహించే వ్యాక్సిన్ల, వ్యాధి నిరోధక కార్యక్రమాలకు అందచేసే నిధులు ఉపసంహరించబడతాయి. ఈ నిధుల కోత మూలంగా ప్రాథమికంగా జరిపే పరిశోధనలకు ప్రమాదం ఏర్పడుతుంది. సగం దారిలో వున్న నూతన సైన్స్ ఆవిష్కరణలు కుంటుపడతాయి. ఒకప్పుడు ప్రపంచంలోని ప్రతిభావంతులను ఆకర్షించే కేంద్రంగా వున్న అమెరికా, ఇప్పుడు మేధోవలస ప్రమాదాన్ని చూడబోతున్నది.తూర్పు ఆఫ్రికా దేశమైన మెడగాస్కర్‌లో వరదలు, తుఫానులు ప్రజల ఆరోగ్యంపై చూపించే ప్రభావాన్ని అధ్యయనం చేస్తున్న ఒక అంత్రోపాలజిస్ట్ (మానవ శాస్త్రవేత్త) ఫెలోషిప్‌ను వెనక్కి తీసుకోవటంతో అతను అమెరికాకు చెందిన జాన్స్ హాప్ కిన్స్ యూనివర్సిటీని వదిలి బ్రిటన్ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి మారాడు. అమెరికా ఓహియో రాష్ట్ర యూనివర్సిటీకి చెందిన మరో సీనియర్ సైన్స్ పరిశోధకుడు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ నిధులివ్వటం నిలిపివేయటంతో గత్యంతరంలేక క్లినికల్ పరీక్షలు అర్ధాంతరంగా నిలిపివేశాడు. ఈ విషయాన్ని 2025 జులై 20 గార్డియన్ పత్రిక తెలిపింది.అమెరికాకు వచ్చే అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య ఆగస్టులో లక్షా యాభై వేల మంది కంటే తక్కువకు పడిపోయిందని నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఫారిన్ స్టూడెంట్ అడ్వైజర్స్ ఒక నివేదికలో పేర్కొంది. దీని మూలంగా 700 కోట్ల డాలర్ల ఆదాయాన్ని, అరవై వేల ఉద్యోగాలను అమెరికా కోల్పోయిందని 2025 ఆగస్టు3 ఫోర్బ్స్ పత్రిక పేర్కొంది. 2018 నుంచి 'చైనా ఇనీషియేటివ్'తో వేల మంది చైనా శాస్త్రవేత్తలు ప్రముఖ విశ్వవిద్యాలయాలను, సంస్థలను వదిలి తిరిగి తమ స్వదేశానికి వెళ్లిపోయారు. వీరేగాక, ఐరోపా శాస్త్రవేత్తలు కూడా అమెరికాకు యూనివర్సిటీలతో కూడిన ఐ.వి లీగ్ యూనివర్సిటీలను వదిలి తమ సొంత దేశాలకు వెళుతున్నారు (నేచర్, మే 13, 2025).అమెరికా వైఖరికి భిన్నంగా, చైనా గత రెండు దశాబ్దాల కాలంగా శాస్త్ర, సాంకేతిక, నూతన ఆవిష్కరణల రంగంలో పెట్టుబడులను స్థిరంగా పెంచుకుంటూ వెళ్లింది. వ్యూహాత్మక, దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా దేశీయ పరిశోధనలకు ప్రాధాన్యతనిచ్చింది. ఈ పరిశోధన వలన వచ్చిన ఫలితాలు రాశిలోనూ, వాసిలోనూ ఆధిక్యతను చూపిస్తున్నాయి. నేచర్ ఇండెక్స్ రీసెర్చ్ లీడర్స్ ర్యాంకింగ్‌లో 2024 డిసెంబర్ 31 నాటికి పాశ్చాత్య సంస్థల ర్యాంకులు దిగజారాయి. చైనాలో జీవ, (బయోసైన్స్), రసాయనిక, భౌతిక, ఆరోగ్య శాస్త్ర రంగాలలో పరిశోధనలు ఎక్కువగా జరిగాయి. భౌగోళికంగా అత్యుత్తమమైన పది యూనివర్సిటీల్లో చైనాకి చెందినవే ఎనిమిది ఉన్నాయి. హార్వర్డ్ యూనివర్సిటీ ర్యాంకు కన్నా పైస్థాయిలో చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వుంది. యూరోప్‌లో జర్మనీకి చెందిన మాక్స్ ప్లాంక్ సొసైటీ ఒక్క దానికి మాత్రమే ఈ జాబితాలో చోటు దక్కింది( నేచర్, జులై, 24, 2025).1990 మధ్య కాలం నుంచి, చైనా ప్రాజెక్ట్ 211, ప్రాజెక్ట్ 985, సి9 లీగ్ లాంటి ఉన్నత విద్యా విధానాలను అమలు పరచటంతో పరిశోధనలు పెరిగాయి,

# ఆరోగ్యం........

## ఈ ఫుడ్ తింటే బీపీ, షుగర్‌కి చెక్ పెట్టొచ్చు,

1:పాలకూరలో పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇది రక్తనాళాల మీద ఒత్తిడి తగ్గిస్తుంది. 2:వెల్లుల్లిలో ఉండే 'అల్లిసిన్' అనే పదార్థం రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. 3:అరటిపండు రోజుకి ఒకటి తినడం వల్ల పొటాషియం సమృద్ధిగా అంది బీపీ అదుపులో ఉంటుంది.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com